


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి

శుక్రవారం 26-9-2025 పేజీలు : 13


### విశ్వవిద్యాలయాలు నాణ్యమైన

# విద్యను అందించాలి

ప్రజా పాలన అంటే ప్రజల వద్దకు పాలన

విద్యా ఆరోగ్య రంగాలు రాష్ట్ర ప్రభుత్వానికి రెండు కళ్ళు

రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్

శాతవాహనలో ఎస్టీ బాలుర, బాలికల వసతి గృహాల శంకుస్థాపన చేసిన మంత్రులు

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 25( ప్రజాజ్యోతి)

శాతవాహన విశ్వవిద్యాలయం బాలికల హాస్టల్ ప్రాంగణంలో ఆదివాసి బిడ్డల కొరకు బాలుర, బాలికల (ఎస్టీ) హాస్టల్స్ కొరకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన వసతి గృహాలను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నూతన హాస్టల్ భవన నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారు.

మిగతా 4లో...

# మద్యం దుకాణాలకు నోటిఫికేషన్ విడుదల

- అక్టోబర్ 18 వరకు దరఖాస్తుల స్వీకరణ -టెండర్ ఫీజు 3 లక్షలు నిర్ణయించిన ఎక్సైజ్ శాఖ

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 25( ప్రజాజ్యోతి):

కొత్త మద్యం దుకాణాలకు నోటిఫికేషన్ విడుదలైంది. నేటి నుండి (శుక్రవారం) అక్టోబర్ 18 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అక్టోబర్ 23వ తేదీన డ్రా పద్ధతిలో మద్యం దుకాణాలు కేటాయించనున్నారు. కొత్త దుకాణాలకు 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30 వరకు లైసెన్స్ కాల పరిమితిగా నిర్ణయించారు. అలాగే టెండర్ ఫీజును రూ.3 లక్షలుగా నిర్ణయించారు. గతంలో టెండర్ ఫీజు రూ.2లక్షలు ఉండగా.. ఇప్పుడు ఒక లక్ష అదనంగా పెంచుతూ మూడు లక్షలుగా తేల్చారు. అలాగే ఫీజు మొత్తాన్ని ఒకేసారి కాకుండా ఆరు విడతలుగా చెల్లించే వెసులుబాటు కల్పించారు. ఇక ప్రస్తుతం ఉన్న మద్యం దుకాణాల లైసెన్స్ గడువు నవంబర్ 30తో ముగియనుంది.

మిగతా 13లో...





9 లో..

### కోసాకు కడసారి వీడ్కోలు

# అంతిమయాత్ర



### ప్రతి మహిళకు వైద్య పరీక్షలు చేయాలి

2 లో..

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

# కలికోట గ్రామంలో “ఓటు చోరీ” విజయవంతం

### వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్



**వేములవాడ, సెప్టెంబర్ 25, (ప్రజాజ్యోతి):** వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ ఆధ్వర్యంలో కథలాపూర్ మండలం కలికోట గ్రామంలో గురువారం “ఓటు చోరీ” కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగిందన్నారు. ఈ సందర్భంగా కలికోట గ్రామంలోని 87 బూత్‌లలో గడప గడపకు వెళ్లి ఓటర్ల జాబితాలను పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఇందులో ముఖ్యంగా మరణించిన ఓటర్ల పేర్లు, రెండుసార్లు నమోదైన ఓటర్లు, ఇంటి నెంబర్ లేని ఓటర్లు, తప్పు ఓటర్ నంబర్లు, వంటి అంశాలను గుర్తించి రికార్డు చేయడం జరిగిందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘ఓటు చోరీ’ ఉద్యమాన్ని వేములవాడ నియోజకవర్గంలో ప్రతి గ్రామం, ప్రతి బూత్‌లో అమలు చేస్తామని స్పష్టం చేశారు. బిజెపి పార్టీ ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే విధంగా చేసిన మోసాలను ప్రజలకు బహిర్గతం చేస్తామని, నిజమైన ఓటరు హక్కు కాపాడటమే మా లక్ష్యం” అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రం ఫిషర్ కార్యదర్శి కల్లెడ గంగాధర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి రాధాకృష్ణ, కాంగ్రెస్ ఉప అధ్యక్షులు ముద్రకోలా అనిల్, సీనియర్ నాయకులు మీటపెల్లి హన్మంత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు ముద్రకోలా భూమేష్, పానవేణి సాయితేజ, తదితర యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి మహిళకు వైద్య పరీక్షలు చేయాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**వేములవాడ, సెప్టెంబర్ 25, (ప్రజాజ్యోతి):** స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్‌లి కింద జిల్లాలోని ప్రతి మహిళకు వైద్య పరీక్షలు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఈ నెల 17 వ తేదీ నుంచి వచ్చే నెల 2 వ తేదీ వరకు కొనసాగనున్న స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా చందుర్తి మండలం మూడపల్లి పల్లె దవాఖానలో గురువారం మహిళలకు వైద్య శిబిరం నిర్వహించగా, కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మహిళలకు వివిధ పరీక్షలు వైద్యులు, సిబ్బంది చేస్తుండగా ఆరా తీశారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ప్రతి రోజూ ప్రత్యేక వైద్య నిపుణులు ఆసుపత్రుల్లో అన్ని ఆరోగ్య పరీక్షలు చేస్తారని తెలిపారు. మహిళల్లో ఎక్కువగా కనిపించే రక్తహీనత డయాబెటిస్, రక్తపోటు సమస్యలపై ప్రత్యేక పరీక్షలు సలహాలు అందించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబము అనే కార్యక్రమం కింద ప్రత్యేక వైద్య నిపుణులతో కంటి పరీక్షలు, చెవి ముక్కు గొంతు, రక్తపోటు, డయాబెటిస్, దంత పరీక్షలు, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు పరీక్షలు, టీబీ పరీక్షలు చేస్తారని, సికిల్ సెల్ ఎనీమియా, మాతా శిశు సంరక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలి కొరకు వంట నూనెలను తగ్గించడం ద్వారా ఊబకాయాన్ని తగ్గించడం, రుతుక్రమ పరిశుభ్రత, పోషకాహారం గురించి మహిళలకు అవగాహన కల్పిస్తారని వివరించారు. రక్తహీనత ఉన్న గర్భిణులు, బాలింతల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వారికి కావలసిన మందులు, పౌష్టికాహారం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించాలని ఆదేశించారు. మహిళలు శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. శిబిరంలో వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. వేములవాడ మండలం మర్రిపల్లిలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించారు. ఆ విద్యాలయంలో టాయిలెట్స్ నిర్మిస్తుండగా, కలెక్టర్ పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# పోస్టల్ ఉద్యోగులకు 78 రోజుల దసరా బోనస్ ఇవ్వాలి

### - దేశాభివృద్ధిలో పోస్టల్ ఉద్యోగుల పాత్ర కీలకం - ఏఐపిఈ యూ -రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్



**జమ్మికుంట, సెప్టెంబర్25 ( ప్రజాజ్యోతి):** రైల్వే ఉద్యోగులకు కేంద్రం ప్రకటించిన విధంగానే 78 రోజుల బోనస్ ను తపాలా ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించి వెంటనే చెల్లించాలని ఏఐపిఈయూ గ్రూప్ సి రాష్ట్ర అధ్యక్షుడు ఊకంటి మహేందర్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. దేశ వ్యాపితంగా ఎంతో ఘనంగా జరుపుకునే విజయదశమి పర్వదినం సమీపిస్తున్న తరుణంలో దేశంలోని 1,64,999 గ్రామీణ పట్టణ తపాలా కార్యాలయాల్లో పనిచేస్తున్న దాదాపు 4,57,997 మంది తపాలా ఉద్యోగులు తపాలా శాఖ ప్రకటించే ఉత్పదిత ఆధారిత బోనస్ (పి ఎల్ బి ) దసరా పండగకు చెల్లించే బోనస్ కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు.. కేంద్రం ,రాష్ట్రం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు చేరుస్తూ, క్షేత్ర స్థాయిలో విజయవంతంగా అమలు చేస్తూ, బ్యాంకింగ్ రంగంలో సైతం గ్రామీణ ప్రాంత ప్రజలకు నిర్వీరామ ఆర్థిక సేవలు అందిచడంలో పోస్టల్ ఉద్యోగులు ముందున్నారని అన్నారు. దేశాభివృద్ధిలో తపాలా శాఖ కీలక పాత్రవహిస్తున్నదని రైల్వే ఉద్యోగులకు కేంద్రం ప్రకటించిన విధంగానే 78 రోజుల బోనస్ ను తపాలా ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించి వెంటనే చెల్లించాలని అన్నారు..కేంద్ర ఉద్యోగులకు, పెన్షనర్లకు ఇప్పటి వరకు కేంద్రం డిఏ, డిఆర్ ప్రకటించక పోవడం శోచనీయమని అసంతృప్తిని వ్యక్తపరుస్తూ ప్రభుత్వం వెంటనే డి ఏ, డిఆర్ ప్రకటించి జూలై మాసం నుండి కేంద్ర ఉద్యోగులకు, పెన్షనర్లకు బకాయిలను చెల్లించాలని అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం గ్రూప్ సి రాష్ట్ర అధ్యక్షుడు ఊకంటి మహేందర్ డిమాండ్ చేశారు.

# పండుగ పూట పస్తులుంటున్నాం

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కి రేషన్ డీలర్ సంఘం నేతల మొర



**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 25( ప్రజాజ్యోతి)** తమకు రేషన్ కమిషన్ ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బంది పెడుతోందని, తద్వారా పండుగ పూట కూడా పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడిందని రేషన్ డీలర్ల సంఘం నాయకులు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎదుట వాపోయారు. ఈరోజు కరీంనగర్ లో కేంద్ర మంత్రిని కలిసిన రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధులు తమ సమస్యలను వివరిస్తూ తమ గోడును వెళ్లబోసుకున్నారు. డీలర్ల కు కమిషన్ డబ్బులు ఇవ్వడం లేదని, ఇంకా అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని వాపోయారు.సాధ్యమైనంతవరకు రేషన్ డీలర్ల సమస్యల పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆ సంఘ ప్రతినిధులకు బండి సంజయ్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. రేషన్ డీలర్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై బండి సంజయ్ అసహనం వ్యక్తం చేశారు. పండుగ పూట రేషన్ డీలర్లను ఎందుకు గోసపెడుతున్నారని, కమిషన్ డబ్బులు ఇవ్వకుండా వారిని పస్తులు ఉంచడం సరికాదన్నారు. రేషన్ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ప్రతిపాదనలు పంపకపోయినా కేంద్ర ప్రభుత్వం అడ్వాన్సుగా 2025-26 సంవత్సరానికి గానూ మ్యాచింగ్ గ్రాంట్ కింద రూ.11.70 కోట్లు అందించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ నెల 17న జరిగిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారుల సమావేశంలో రాష్ట్ర ప్రభు త్వ మ్యాచింగ్ గ్రాంట్ అంశం ప్రస్తావనకు వచ్చిందని, అప్పుడు మ్యాచింగ్ గ్రాంట్ కు ఒప్పుకొని ఇప్పుడు కేంద్రంపై ఎందుకు నెపం పెట్టడం సరికాదని చెప్పారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మ్యాచింగ్ గ్రాంట్ అందించాలని, రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని, వెంటనే డీలర్లకు కమిషన్ డబ్బులు ఇవ్వాలని కోరారు.

# జమ్మికుంటలో మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

### 15కోట్ల నిధుల మంజూరుతో సంబరాలు

**జమ్మికుంట, సెప్టెంబర్25 (ప్రజాజ్యోతి):**




జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణానికి 15 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు డిసిసి అధ్యక్షులు సత్యనారాయణ, హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దేశిని కోటి, సుంకరి రమేష్ ,ఎర్రం సతీష్ రెడ్డి. మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ ఇన్చార్జి వొడితల ప్రణవ్ జమ్మికుంట పట్టణంలో ఎన్ని నిధులు అవసరము ఎక్కడెక్కడ అభివృద్ధి పనులు అవసరం ఉందో కనుకొని తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నుండి జమ్మికుంట పట్టణానికి 15 కోట్లు నిధులు, హుజురాబాద్ పట్టణానికి 15 కోట్ల నిధులు మంజూరు చేయించినందుకు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మారపల్లి బిక్షపతి, సాయిని రవి, ఎలగందుల సరూప, శ్రీహరి, దేశిని రాధా సదానందం, శ్రీపతి నరేష్ ,రవి కంటి రాజు, పిట్టల శ్వేత రమేష్, తిరుపతి, కాంగ్రెస్ నాయకులు పాతకాల అనిల్, పంజాల అజయ్, చిన్నింటి నాగేందర్, దొడ్డి సదానందం, మైస రమేష్, పాతకాల రమేష్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 26న జూనియర్ కళాశాలలో మెగా తల్లిదండ్రుల - అధ్యాపకుల సమావేశం

### జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), సెప్టెంబర్ -25:** సెప్టెంబర్ 26న జూనియర్ కళాశాలలో మెగా తల్లిదండ్రుల - అధ్యాపకుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్, అధ్యాపకుల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 26న ఒకేసారి తల్లిదండ్రుల - అధ్యాపకుల పరస్పర సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశం ద్వారా విద్యార్థుల విద్యా ప్రగతి క్రమశిక్షణ హాజరు సమగ్ర అభివృద్ధిపై చర్చలు జరుగనున్నాయని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రులు అధ్యాపకుల సహకారం అత్యంత కీలకమని, ఈ సమావేశాల ద్వారా విద్యా ప్రమాణాలు మరింత బలోపేతం అవుతాయని అన్నారు. తల్లిదండ్రుల అధ్యాపకుల సమావేశానికి తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రికల ద్వారా ఆహ్వానించామని, తల్లిదండ్రులు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరై విద్యార్థుల అభ్యున్నతికి సహకారం అందించాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అక్రమవసూళ్ళకు పాల్పడుతున్న నర్సింగ్ ప్రిన్సిపాల్

### అదనపు కలెక్టరుకు ఏబివిపినేతల ఫిర్యాదు..



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), సెప్టెంబర్25: ల్యాబ్ ఫీజు, యూనిఫాం ఫీజు, పుస్తకాల ఫీజు పేరుతో విద్యార్థుల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న గోదావరిఖని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసన్నను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఏబివిపి నేతలు గురువారం జిల్లా అదనపు కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నుండి తమకు ఎలాంటి నిధులు రావడం లేదని అందుకే విద్యార్థుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ పేర్కొనడం పట్ల తీవ్ర అభ్యంతరం తెలిపారు. డబ్బులు చెల్లిస్తేనే విద్యార్థులకు పరీక్షల్లో ఉత్తీర్ణత మార్కులు వేస్తామని, లేదంటే ఫెయిల్ చేసి జీవితం నాశనం చేస్తామని విద్యార్థులను బెదిరించడం పట్ల రాజశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రిన్సిపాలుపై చర్యలు తీసుకోని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రాజశేఖర్ హెచ్చరించారు. అదనపు కలెక్టరుకు ఫిర్యాదు చేసిన వారిలో స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ రాష్ట్ర కోకన్వీనర్ మారం సందీప్, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు అజయ్, నాయకులు అరవింద్, విగ్నేష్, తదితరులు ఉన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం



**కోనరావుపేట: సెప్టెంబర్.25(ప్రజా జ్యోతి)** అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం లభిస్తుందని, అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ టీచర్ రమాదేవి అన్నారు. గురువారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పాల్గొన్నారు.

## లాటరీ ద్వారా వైన్స్ షాపుల రిజర్వేషన్ కేటాయింపు ఖరారు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) , సెప్టెంబర్ 25:** లాటరీ పద్ధతి ద్వారా జిల్లాలో వైన్స్ షాపు రిజర్వేషన్ కేటాయింపు ఖరారు చేసామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు వైన్స్ షాపుల రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను గురువారం కలెక్టరేట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న 74 ఏ4 వైన్స్ షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడ కులస్థులకు 13 షాపులు, ఎస్సీలకు 8 షాపులు రిజర్వ్ చేసి సదరు షాపులను లాటరీ ద్వారా కేటాయిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పారదర్శకంగా రిజర్వ్ వైన్ షాపులు కేటాయించే విధంగా మొత్తం ప్రక్రియను వీడియోగ్రాఫీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

మద్యం షాపులు కేటాయించే సమయంలో గౌడ కులస్థులకు 15, ఎస్సీలకు 10%, ఎస్టీలకు 5% రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వం గౌడ కులస్థులకు 13 షాపులు, ఎస్సీలకు 8 షాపులు కేటాయించిందని తెలిపారు. జిల్లాలో గౌడ కులస్తులకు షాపు నెం. లను, ఎస్సీలకు షాపు నెం. లను లాటరీ ద్వారా కలెక్టర్ ఎంపిక చేసారు. జిల్లాలో మిగిలిన 53 షాపులకు అన్ని వర్గాల వారు దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ 1,2025 నుంచి నవంబర్ 30,2027 వరకు ప్రస్తుతం కేటాయించే షాపుల లైసెన్స్ ఉంటుందని, ప్రతి షాపు కు రూ.3 లక్షల నాన్ -రిఫండబుల్ దరఖాస్తు రుసుముతో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. వైన్ షాపు కేటాయింపు ప్రక్రియ నోటిఫికేషన్ విడు దల, దరఖాస్తుల స్వీకరణ మొదలైన అంశాల షెడ్యూల్ ను అబ్కా రీ శాఖ కమిషనర్/సంచాలకులు ప్రకటిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అబ్కారీ శాఖ సూపరింటెంట్ మహిపాల్ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి మండల రవీందర్, ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రణవ్‌తోనే హుజూరాబాద్ అభివృద్ధి సాధ్యం..

- పట్టణాల అభివృద్ధికి కాంగ్రెస్ కృషి
- నిధులు మంజూరు చేపించిన ప్రణవ్ కి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు



**జమ్మికుంట,సెప్టెంబర్25( ప్రజాజ్యోతి):** హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ప్రణవ్ తోనే సాధ్యమని, అందులో భాగంగా హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలకు చెరొక 15 కోట్లు మొత్తం 30 కోట్ల నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేయించిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. గురువారం హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో, జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు పొన్నం, శ్రీధర్ బాబు, ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ హయంలో నగరాలకు ధీటుగా మున్సిపాలిటీలను తీర్చిదిద్దుతున్నామని ఇది కాంగ్రెస్ పార్టీ విధానని, ఉప ఎన్నిక తర్వాత నిధులు మంజూరు కానీ హుజూరాబాద్ కు ప్రణవ్ నాయకత్వంలో నిధులు మంజూరు కావడం హర్షణీయమని, 3ఏళ్లు ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్ గా ఉన్న సమయంలో కౌశిక్ రెడ్డి నియోజకవర్గానికి నిధులు తీసుకురాలేదని ఇప్పుడు తీసుకొచ్చినట్టు మాట్లాడడం సిగ్గుచేటని, అంతలా నిధులు తీసుకొచ్చే విషయం ఉంటే ఫాం హౌస్ లో ఉన్న కేసీఆర్ ద్వారాఎన్నికల సమయంలో నియోజకవర్గానికి తీసుకొస్తా అన్న వెయ్యి కోట్లు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్, జమ్మికుంట పట్టణ, మండల అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాళ్ళు, బ్లాక్ కాంగ్రెస్, యూత్, యువజన కాంగ్రెస్, మైనారిటీ నాయకులు, సీనియర్ నాయకులు, బీసీ, ఎస్సీ సెల్, సేవాదళ్ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థులు



**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 25( ప్రజాజ్యోతి)** ఈ నెల 25 నుంచి 27 వరకు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిజామాబాదు జిల్లా ముక్తల్ లో అండర్ 17 విభాగంలో జరగనున్న 35వ సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలకుస్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి డి. సాత్విక బాలికల విభాగంలో, 10వ తరగతి విద్యార్థి యండి ఇస్మైల్ బాలుర విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు బాలాజీ, తెలిపారు. ఇటీవల అంబేద్కర్ స్టేడియంలో జరిగిగన ఉమ్మడి కరీంనగర్ జిల్లా సబ్ జూనియర్ కబడ్డీ బాల బాలికల ఎంపిక పోటీలలో సాత్విక, ఇస్మైల్ అత్యంత ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులను పారమిత విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాద్ రావు, డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, రశ్మిత, రాకేష్, వినోద్ రావు, వి.యు.ఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, సమన్వయకర్తలు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు అర్జున్, వేణు, స్వామి అభినందించారు.

# విశ్వవిద్యాలయాలు నాణ్యమైన విద్యను అందించాలి

**ప్రజా పాలన అంటే ప్రజల వద్దకు పాలన**

**విద్యా ఆరోగ్య రంగాలు రాష్ట్ర ప్రభుత్వానికి రెండు కళ్ళు**

**రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**శాతవాహన లొ ఎస్టీ బాలుర, బాలికల వసతి గృహాల శంకుస్థాపన చేసిన మంత్రులు**





**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 25( ప్రజాజ్యోతి)**
శాతవాహన విశ్వవిద్యాలయం బాలికల హాస్టల్ ప్రాంగణంలో ఆదివాసి బిడ్డల కొరకు బాలుర, బాలికల (ఎస్టీ) హాస్టల్స్ కొరకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన వసతి గృహాలను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నూతన హాస్టల్ భవన నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పేద, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు హాస్టల్ వసతి కావాలని రాష్ట్రం తీసుకున్న నిర్ణయం చాలా అభినందనీయమని రాష్ట్ర ప్రభుత్వం పేద బిడ్డల కొరకు ఆదివాసి, గిరిజన బిడ్డల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తుందని దానిలో భాగంగా 20 కోట్ల విలువైన రెండు హాస్టల్ భవనాలను చెరొక పదికోట్లతో నిర్మించడానికి ఆర్థిక సహాయం చేసిందని దీనితో విశ్వవిద్యాలయాలలో ఆదివాసీ, గిరిజన బిడ్డలకు హాస్టల్ సౌకర్యాలు సమకూరుతాయని ఉన్నత విద్యను నేర్చుకోవడం కొరకు విద్యార్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన నాయకత్వంలో ఎన్నో మంచి మార్పులు వచ్చాయని దాన్లో భాగంగా హుస్నాబాద్ లొ ఇంజనీరింగ్ కళాశాల, కరీంనగర్ లో ఎల్.ఎల్.బి, ఎల్ఎల్ఎం, ఫార్మసీ కోర్సులు తీసుకురావడం చాలా అభినందదాయకమని ఈ జిల్లాకు విద్య, వైద్య సౌకర్యాలకై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామని కాంగ్రెస్ హయాంలో ఎన్నో అభివృద్ధి కరమైన పనులు జరిగాయని ప్రజల ఆకాంక్ష కోసము విద్య సంక్షేమ కార్యక్రమాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు సాగిపోవటానికి రాష్ట్ర ఖజానాలొ సరిపోయే డబ్బులు లేనప్పటికీ మంత్రిమండలి సమిష్టిగా పనిచేస్తూ రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. అంతేకాకుండా విశ్వవిద్యాలయము కూడా యుజిసి గ్రేడింగ్, నాక్, ఏ ఐ సి టి ఈ మార్గదర్శకాలను అనుసరించి నాణ్యమైన విద్యను అందించడానికి అధ్యాపకులు కష్టపడాలని విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి తోడ్పడాలని కోరుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారము విద్యను ముందుకు తీసుకెళ్లాలని గ్రామీణ ప్రాంత తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో తమ పిల్లల్ని విశ్వవిద్యాలయాలకు పంపుతున్నారని వారి ఆశలను సజీవంగా నిలిపి దేశ విదేశాలలో శాతవాహన పేరు విద్యా ప్రమాణాలు విషయంలో ప్రధమంగా నిలిచేందుకు ప్రయత్నం చేయాలని ఆశిస్తున్నామన్నారు. భవిష్యత్తు తెలంగాణను అభివృద్ధి దిశలో తీసుకెళ్లి పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, జిల్లా అధికారులు, ఆర్ టి ఐ అధికారి, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ర్ ఆచార్య జాస్తి రవికుమార్, ఓ ఎస్ డి టు విసి డాక్టర్ బి హరి కాంత్, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ రమాకాంత్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుజాత, విశ్వవిద్యాలయ చీఫ్ వార్డెన్ డాక్టర్ మనోహర్ వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు బోధనీతర సిబ్బంది విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశంలోని చిట్టచివరి వ్యక్తికి అభివృద్ధిఫలాలు అందాలి

**- దీనదయాల్ అంత్యోదయ సిద్ధాంతమే ప్రేరణ - బిజెపి మాజీఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి**




**పెద్దపల్లి జిల్లాప్రతినిధి,(ప్రజాజ్యోతి), సెప్టెంబర్25:**
దేశంలోని చిట్టచివరి భారతీయుడికి ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు అందించడమే అంత్యోదయ సిద్ధాంతమని, అట్టి సిద్ధాంతాన్ని రూపొందించిన పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయను ప్రేరణగా తీసుకొని ముందుకు సాగుతున్నట్లు భారతీయ జనతా పార్టీ మాజీఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి అన్నారు. బిజెపి వ్యవస్థాపక అధ్యక్షులు పండిట్ దీనదయాల్ జయంతిని పురస్కరించుకొని గురువారం జిల్లాపార్టీ కార్యాలయంలో అంత్యోదయ దివస్ వేడుకలు చేపట్టారు. ఈ సందర్భంగా గుజ్జుల మాట్లాడుతూ, పేద మద్యతరగతి కుటుంబాలకు ప్రయోజనం కలిగేలా జిఎస్టీ స్లాబులను తగ్గించి, నిత్యవసర సరుకులు తక్కువ ధరలకు లభించే విధంగా తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైనదన్నారు. గతంలో సిమెంటుపై 29శాతం పన్ను ఉండగా దానిని 18శాతానికి తగ్గించి బడుగుల సొంతింటి కలను సాకారం చేసే దిశగా అడుగులు వేయిస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎరువులు, యూరియాపై 12శాతం ఉన్న పన్నును 5శాతానికి తగ్గించి రైతన్నకు కొనుగోలు భారాన్ని తగ్గించి, రైతు పక్షపాతిగా కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం నిలిచిందని తెలిపారు. దేశంలో అబద్దాలు ప్రచారం చేస్తూ, దేశ మనుగడకు కాంగ్రెస్ పార్టీ ప్రమాదంలా మారిందని, అలజడులు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి పల్లె సదానందం, కడారి అశోకరావు, ఠాకూర్ రాంసింగ్, జంగ చక్రధరరెడ్డి, మౌటం నర్సింగం, పర్శ సమయ్య, అక్కెపల్లి క్రాంతికుమార్, బెజ్జంకి దిలీప్ కుమార్, మోర మనోహర్, రేవెల్లి సందీప్, చాతరాజు రమేష్, బండ కరుణాకర్, జెట్టి రాజు, కాసనగొట్టు విజయ్, కుక్క వంశీ, ఎండి ఫహీం, ముస్త్యాల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మొత్తం 48 దుకాణాలు

**గౌడ్లకు 9, ఎస్సీలకు 5 కేటాయింపు**

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ -25(ప్రజా జ్యోతి)**
జిల్లాలో 2025- 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం షాపులకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ప్రకారం రిజర్వేషన్లు డ్రా పద్ధతిలో ఖరారు చేసినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. నూతన మద్యం దుకాణాల కోసం రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఎక్సైజ్ శాఖ, ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖ అధికారుల సమక్షంలో డ్రా ను గురువారం కలెక్టర్ చేపట్టారు. జిల్లాలో మొత్తం 48 దుకాణాలు ఉన్నాయని, వాటిలో గౌడ్లకు 9, ఎస్సీ లకు 5 రిజర్వేషన్ ప్రకారం కేటాయించామని కలెక్టర్ వెల్లడించారు. రౌండ్ల వారిగా డ్రాను తీశారు. ఎస్సీలకు డ్రా పద్ధతిలో వచ్చిన దుకాణాల నంబర్లు 14, 28, 34, 40, 43 గౌడ్లకు డ్రా పద్ధతిలో వచ్చిన 9 దుకాణాల నంబర్లు 02,15,17,18, 33,36,38,46,48 రేపటి నుంచి సెప్టెంబర్ 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరించనున్నారు. అప్లికేషన్లు ఇచ్చేందుకు ఆఖరి గడువు వచ్చే నెల(అక్టోబర్) 18వ తేదీ కాగా, వచ్చే నెల 23వ తేదీన దుకాణాల లైసెన్స్ కేటాయించేందుకు డ్రా తీయనున్నారు. డిసెంబర్ 01 వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయి.కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి రాధాకృష్ణారెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, సీఐలు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ బాలనాగు**




**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి)**
నానాటికి పెరిగిపోతున్న కాలుష్యాన్ని తగ్గించడానికి, పర్యావరణాన్ని పరిరక్షించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ శ్రీమతి బాలనాగు అన్నారు.స్వచ్ఛత హీ సేవ" కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక బిఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కరీంనగర్ రీజినల్ బిజినెస్ కార్యాలయ అధికారులు సిబ్బందితో కలిసి 'ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్' నినాదంతో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకర సమాజాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడేందుకు కృషి చేయాలని కోరారు. 'స్వచ్ఛత హి సేవ' కార్యక్రమంలో భాగంగా వర్షాన్ని లెక్కచేయకుండా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెదారాలను తొలగించారు.ఈ కార్యక్రమంలో సిఎంబి విజయ్ సింగ్,ఎస్ఎంఓ సుబ్బారావు, చీఫ్ మేనేజర్ రమణారెడ్డి, సీనియర్ మేనేజర్ మురళీధర స్వామి, మేనేజర్కొండపల్కల వేణుమాధవ్, సాయి కిరణ్ రెడ్డి, పలువురు మేనేజర్లు, రీజినల్ బిజినెస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**ముత్తారం సెప్టెంబర్ ,25 (ప్రజా జ్యోతి)**



అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన బందెల మల్లయ్య తల్లి గట్టమ్మ ఇటీవల మరణించగా మరియు సొల్లు తిరుపతి కుమారుడు సాత్విక్ అనారోగ్యంతో మరణించగా బాధిత కుటుంబాలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య కలిసి పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల మైనార్టీ సెల్ వాజిద్ పాషా, మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్కం ప్రభాకర్ తాండ్ర మల్లేష్ , తోడేటి శశి కుమార్, ఆకోజ్ అశోక్, మాదాసి రవీందర్, భోగం రాజమల్లు, బందెల రాములు ,భోగం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరలు పంచేదెప్పుడు..?

### మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు దాసరి పూర్ణిమ

**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)**



రాష్ట్రానికి బతుకమ్మ పండుగ అనేది చారిత్రాత్మక పండగ కాగా ఆ పండక్కి చీరలు ఇస్తామని ఒకటి కాదు రెండు ఇస్తామని గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వం పెద్ద బతుకమ్మ పండగ దగ్గరకు వస్తున్నా ఇప్పటివరకు చీరల పంపిణీ మొదలు పెట్టలేదని ఇంకెప్పుడు చీరలు పంపిణీ చేస్తారని బిజెపి పార్టీ మహిళా మోర్చా ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షురాలు దాసరి పూర్ణిమ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికీ కనీసం గ్రామ పంచాయతీలకు చీరలు చేరుకోలేదని పండక్కి మూడు రోజులే సమయం మిగిలి ఉండగా అందులో ఒక రోజు సెలవు దినం ఆదివారం కావడంతో ఇంకెప్పుడు బతుకమ్మ పండగకి చీరలు కానుకగా అందిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు.హామీలు ఇవ్వడం అమలు చేయకపోవడం ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని అన్నారు.చీరల తయారీ పూర్తయింది అన్న ప్రభుత్వం ఒకటి రెండు రోజుల్లో పండగలోపు చీరల పంపిణీ చేపట్టాలని డిమాండ్ చేశారు.

## టీబీ వ్యాధిపై అవగాహన

**మంథని, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):**



మంథనిమండలం గద్దలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం టిడి వ్యాధిపై అవగాహన గురువారం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ,, జిల్లా టీబి ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి ఆదేశాల మేరకు గద్దలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 15 ఆమ్ సెంటర్లకు సంబంధించిన 30 మంది టీబీ ఛాంపియన్లకి శిక్షణను ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ డిస్టిక్ లీడ్ దేవోజు శ్రీనివాస్ పాల్గొని పెద్దపల్లి జిల్లాలో క్షయ వ్యాధి కేసులు తగ్గించటం కోసం తీసుకోవలసిన చర్యలు, ప్రభుత్వం చేపడుతున్న సదుపాయాలు వివరించారు. గతంలో టీబీ వ్యాధి వచ్చి మందులు వాడి వ్యాధి నుంచి కోలుకొని నయమైన వారికి టీవీ చాంపియన్స్ గా పిలువబడతారు. ఈ టీబీ వ్యాధి లక్షణాలు వ్యాధి నివారణకు తీసుకోవలసిన పరీక్షలు, ట్రీట్మెంట్ వివరించారు. ఈ శిక్షణ అనంతరం ఆమ్(ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్) సెంటర్లలో జరిగే గ్రామసభలు మహిళా సంఘాల సమావేశాల్లో పాఠశాలలు గ్రామాలలో జరిగేటువంటి సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రజలు ఎక్కడైతే ఎక్కువగా గుమ్మిగుడి ఉంటారో ఆ ప్రదేశాలలో టిబి ఛాంపియన్ టీబీ అనుభవం కూడా ప్రజలకు వివరించారు. ప్రజల్లో టీబీ వ్యాధి పట్ల అవగాహన కల్పించి టీబీ ఇన్ఫెక్షన్ కేసుల్ని తగ్గించడం టిబి వల్ల మరణాలను తగ్గించడం కోసం వారి వంతు సహాయం అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మంథని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ రవి, గద్దలపల్లి వైద్య అధికారి డాక్టర్ సృజన్, ఎంఎల్ హెచ్ పీస్, హెల్త్ సూపర్వైజర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# బిఎంఎస్ ఘన విజయం

### 40 ఏళ్లలో రెండవసారి మట్టి కలిచిన ఐ ఎన్ టి యు సి

### ప్రశాంతంగా ముగిసిన రామగుండం ఎన్టీపీసీ గుర్తింపు సంఘ ఎన్నికలు ఫలితాలు విడుదల

**ఎన్టీపీసీ, (ప్రజా జ్యోతి), సెప్టెంబర్ 25:**

రామగుండం ఎన్టిపిసి ఉద్యోగుల గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో బిఎంఎస్ ఘన విజయం సాధించింది. గురువారం ఉదయం 6 నుంచి సాయంత్రం మూడున్నర వరకు జరిగిన ఎన్నికల్లో 212 ఓట్లకు గాను 208 ఓట్లు పోలయ్యాయి. బి ఎం ఎస్ 102 ఓట్లు సాధించగా ఐఎన్టియుసికి 94 ఓట్లు వచ్చాయి. కేవలం ఎనిమిది ఓట్ల మెజారిటీతో బి. ఎం. ఎస్ గట్టెక్కింది. ఐదు ఓట్లు మారితే ఫలితం మరోలా ఉండేది. ఎన్నికల్లో పోటీ చేసిన సిఐటియుకు 12 ఓట్లు వచ్చాయి. గతంలో కూడా ఐ ఎన్ టి యు సి 10 ఓట్ల తేడాతో ఓడిపోయింది. గతంలో జరిగిన రెండు ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచిన ఐ ఎన్ టి యు సి ఈసారి చతికిలబడింది. చాప కింద నీరులా బి ఎం ఎస్ అనూహ్య విజయం సాధించి కొత్త చరిత్ర సృష్టించింది. ఎన్టిపిసి రామగుండంలో మొట్టమొదటిసారి 40 ఏళ్ల క్రితం జరిగిన వెరిఫికేషన్ ఎన్నికల్లో కూడా బిఎంఎస్ విజయం సాధించింది. ఆ తర్వాత జరిగిన ప్రతి ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ గెలుపు వరించలేదు. ఐ ఎన్ టి యు సి లో బలమైన నాయకుడు బాబర్ సలీం పాషా ఆధ్వర్యంలో 75% పైగా ఓట్లు సాధిస్తుందని అందరు భావించారు. కానీ ఉద్యోగులు వారి విభిన్నమైన శైలిని కనబరిచారు. ఇప్పటివరకు వరుసగా మూడోసారి ఏ యూనియన్ గెలవలేదు. అదే సాంప్రదాయం పునరావృత్తమైంది. ఉదయం నుంచి కురిసే వర్షంలో మూడు యూనిట్ల నాయకులు మెయిన్ గేటు వద్ద టెంట్లు వేసుకుని ప్రచారం నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వర్షం కురుస్తూనే ఉంది. ఫలితాల అనంతరం బి ఎం ఎస్ నాయకులు భాస్కర్ రెడ్డి సాగర్ రాజు రంజిత్ మహేష్




మాట్లాడుతూ ఇది ఉద్యోగుల విజయం అని అన్నారు. కార్మికులు ఇచ్చిన తీర్పును గౌరవించే వారికి అనుకూలంగా పనిచేస్తామని అన్నారు. కార్మికులు ఎవరికి భయపడకుండా చక్కగా ఓటు వేసి తన అభిప్రాయాలను వ్యక్తం చేశారని వారు కొనియాడారు. ఎన్నికల్లో గెలిచిన అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు కందుల సంధ్యారాణి సోమారపు లావణ్య అరుణ్ కుమార్ సింగరేణి బిఎంఎస్ నాయకులు యాదగిరి సత్తయ్య కాంట్రాక్ట్ కార్మిక సంఘ నాయకులు బండారి కనుకయ్య బి ఎం ఎస్ నాయకులు సత్యనారాయణ రెడ్డి పోగుల స్వామి గాండ్ల కొమురయ్య రాములు మేకల రామస్వామి కాంట్రాక్ట్ కార్మిక సంఘ నాయకులు శ్రీనివాస్ పురుషోత్తం రాజు సాదుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి నిర్మాణంతో దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

### ఆయాచితుల లక్ష్మణ రావు



**వేములవాడ, సెప్టెంబర్ 25, (ప్రజాజ్యోతి):**

ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ఎస్ఎస్ వేములవాడ ఖండ ఆధ్వర్యంలో గురువారం స్థానిక త్రినేత్ర ఫంక్షన్ హాల్ లో విజయదశమి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విధ్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి ఆయాచితుల లక్ష్మణ రావు పాల్గొని, ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్ 1925లో ప్రారంభమై, దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు. హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు. హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం, పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యులు డాక్టర్ మనోహర్ పాల్గొనగా, వేములవాడ పట్టణ, పరిసర గ్రామాల స్వయం సేవకులు పాల్గొన్నారని ఖండ కార్యవాహ కొండం పుల్లారెడ్డి తెలిపారు.

## కరీంనగర్ పోలీస్ కమీషనరేట్‌కు నూతన లోగో ఆవిష్కరణ

**కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 25,ప్రజాజ్యోతి:**

కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో గురువారం నెలవారీ నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన కరీంనగర్ పోలీస్ కమీషనరేట్‌కు ప్రత్యేకంగా రూపొందించిన నూతన లోగోను అధికారికంగా ఆవిష్కరించారు.ఈ లోగోను ఇకపై రాష్ట్ర పోలీసు లోగోతో పాటు పోలీసుల యూనిఫామ్‌పై ధరించవచ్చని కమీషనర్ తెలిపారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ తర్వాత సొంత లోగోను కలిగి ఉన్న నాలుగో కమీషనరేట్‌గా కరీంనగర్ నిలిచిందని ఆయన పేర్కొన్నారు.పిటిషన్ల పరిష్కారం: పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను సమర్థవంతంగా అమలు చేసి, ప్రజల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు క్షేత్రస్థాయి పర్యవేక్షణ: సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరచూ సందర్శించి సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలన్నారు.పోలీస్ స్టేషన్ నిర్వహణ: ఎస్.హెచ్.ఓ.లు పోలీస్ స్టేషన్లను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. షీటర్లు, హిస్టరీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచాలని పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ (పరిపాలన), భీంరావు (ఏ.ఆర్.), పలువురు ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# ప్రధాన న్యాయమూర్తి పై వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

## బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తంగళ్ళపల్లి వెంకట్




**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)**
సిద్దిపేట బార్ అసోసియేషన్ లోని న్యాయవాదులు శ్రీకాంత్ ,మురళీమోహన్ రావులు ప్రధాన న్యాయమూర్తి పై చేసిన వ్యాఖ్యలను సిరిసిల్ల ఎస్సీ న్యాయవాదులం ఖండిస్తున్నామని వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సిరిసిల్ల బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తంగళ్ళపల్లి వెంకట్ డిమాండ్ చేశారు. ప్రధాన న్యాయమూర్తి పై వాట్సప్ లో అసభ్యంగా పోస్టులు పెట్టిన సిద్దిపేటకు చెందిన ఇద్దరు న్యాయవాదులపై చర్యలు తీసుకోవాలని సిరిసిల్ల ఎస్సి న్యాయవాదులు గురువారం జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే కు ఫిర్యాదు చేసిన అనంతరం సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన న్యాయమూర్తి ఎస్సి కులానికి చెందిన వ్యక్తి కావడంతోనే అత్యున్నత స్థాయిలో ఉన్న ఆయనపై వాట్సాప్ లో అనుచిత వ్యాఖ్యలతో న్యాయవాదులు పోస్టులు పెట్టడం న్యాయ వ్యవస్థను అగౌరవపరచడమేనని ఆయన అన్నారు వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, బార్ కౌన్సిల్ నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. తక్షణమే ఇద్దరినీ రిమాండ్ చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తిని ఇలా కించపరిచినట్లు పోస్టులు పెట్టడంను సమాజం అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. వారు పెట్టిన పోస్టుల వల్ల భారత రాజ్యాంగాన్ని అవమానపరిచినట్లేనని మతోన్మాదాన్ని ప్రేరేపించే విధంగా వారి వ్యాఖ్యలు ఉన్నాయని చట్టాన్ని విమర్శించినట్లే అనిపిస్తుందని ఆయన అన్నారు. సిరిసిల్లలో ఆ ఇద్దరు న్యాయవాదులపై కేసులు నమోదు చేయాలని ఆయన ఎస్పీని కోరారు. సమావేశంలో న్యాయవాదులు కొల్లూరి ధర్మేందర్, కుంట శ్రీనివాస్, చంటి సుజీవన్, వాతపు మౌళి,నర్మెట రమేష్, అల్లూరి చంద్రశేఖర్,మునిగే రాజు, రాగుల కరుణాకర్,కే చంద్రశేఖర్, కడగండ్ల తిరుపతి.,బర్ల శ్రీనివాస్,శిరస్వాల్ కైలాస్, నాంపల్లి రాజకుమార్, కర్రోళ్ల శంకర్, కొమ్ము కృష్ణ, అక్కనపెల్లి ప్రశాంత్, గుడిసెల భగవాన్, సడిమల శేషగిరి,దొబ్బల శ్రీనివాస్, అక్కనపల్లి ఉదయ్, అక్కనపల్లి అజయ్ కుమార్,తాటిపల్లి విజయ్ కుమార్,కటుకూరి రాజు,పసుల బాబు, గుడిసె సదానందం, పార్లపల్లి అంజయ్య,పొత్తూరు జనార్దన్, నేదూరి అభిలాష్ పాల్గొన్నారు.

# ప్రపంచ ఔషధ నిపుణుల దినోత్సవం ఔషధ విద్య ప్రాముఖ్యతపై అవగాహన




**గొల్లపల్లి, గురువారం, 25 సెప్టెంబర్ 2025**
ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 25న జరుపుకునే ప్రపంచ ఔషధ నిపుణుల దినోత్సవాన్ని, ఈ సంవత్సరం కె.జి.ఆర్. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (కేజీఆర్ఐటిఎం)లోని ఫార్మసీ విభాగంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను ఇండియన్ ఫార్మసిస్ట్స్ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ (ఐపీజీఏ) తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించగా, ఈ సారి ప్రధాన నినాదం "ఆరోగ్యాన్ని ఆలోచించు %-% ఔషధ నిపుణుడిని గుర్తించు" గా కొనసాగింది.ఈ సందర్భంగా సమాజం అధ్యక్షులు డాక్టర్ కె.గోవిందరెడ్డి ప్రధాన అతిథిగా పాల్గొని, ఫార్మసీ విద్య ప్రాముఖ్యతను విశదీకరించారు. ఆయన మాట్లాడుతూ, ఔషధ విద్య కేవలం రోగులకు మాత్రమే కాకుండా, పారిశ్రామిక రంగ అభివృద్ధికి కూడా దోహదం చేస్తుందని, పరిశ్రమల వృద్ధి, ఆధునిక ఔషధ ఆవిష్కరణలు, పరిశోధనల్లో ఫార్మసీ విద్యార్థులకున్న కీలక స్థానం గురించి వివరించారు.ఐపీజీఏ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి.కొటేశ్వరరావు మాట్లాడుతూ, ఆరోగ్యరంగంలో ఫార్మసిస్టుల పాత్ర అత్యంత ప్రధానమని పేర్కొన్నారు. వైద్యుల సూచనలను అనుసరించి ప్రజలకు సురక్షితమైన ఔషధాలు అందించడం మాత్రమే కాకుండా, ఆరోగ్య పరిరక్షణలో సమాజానికి అవగాహన కల్పించడంలోనూ ఫార్మసిస్టుల బాధ్యత ఎంతో ఉందని అన్నారు.కాలేజీ డైరెక్టర్ పి.వి.రామనారావు ఫార్మసీ విద్యార్థులకు విస్తృతమైన కెరీర్ అవకాశాలను వివరించారు. దేశీయంగానే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో ఔషధ పరిశ్రమలు విస్తరిస్తున్నందున, పరిశోధన, పరిశ్రమలు, బోధన, హెల్త్‌కేర్ రంగాల్లో ఫార్మసీ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఎదురుచూస్తోందని తెలిపారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ గంప విజయ్‌కుమార్ ప్రసంగిస్తూ, విద్యార్థులు జీవితంలో విజయాన్ని సాధించాలంటే ఐదు సి'స్‌ను పాటించాలి అని అన్నారు. అవి సవాళ్లు, నైపుణ్యం, ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వం సంభాషణా నైపుణ్యం.ఈ ఐదు విలువలను ఆచరణలో పెట్టినప్పుడు మాత్రమే విద్యార్థులు సంపూర్ణ వ్యక్తిత్వాన్ని పొందగలరని, కెరీర్‌లో ఎదగగలరని ఆయన ప్రేరణాత్మకంగా వివరించారు. కార్యక్రమం చివరగా ఫార్మసీ విభాగపు అధ్యాపకులు, విద్యార్థులు చురుకుగా పాల్గొని, అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్యాన్ని ఆలోచించు ఫార్మసిస్ట్‌ను గుర్తించు అనే నినాదాలతో ర్యాలీ మొత్తం ఉత్సాహభరితంగా సాగింది. అధ్యాపకులు, విద్యార్థులు సమిష్టిగా కృషి చేయడంతో ఈ ర్యాలీ ప్రజల్లో విశేషమైన స్పందన రాబట్టింది.ఈ కార్యక్రమం ద్వారా ఫార్మసీ విద్యార్థులకు సామాజిక బాధ్యతలు, భవిష్యత్తు అవకాశాలు, ఆరోగ్యరంగంలో వారి పాత్ర గురించి సమగ్ర అవగాహన కల్పించబడింది. సిబ్బంది, విద్యార్థులు చురుకైన పాత్ర పోషించడం వల్ల ఈ వేడుక విజయవంతంగా ముగిసింది.

# డేంజర్ జోన్‌లో తాటిపల్లి కెనాల్ బ్రిడ్జి రోడ్డు

**ప్రభుత్వం తక్షణ మరమ్మత్తులు చెయ్యాలి**

**బ్రిడ్జి మరమ్మతులు చేసి ప్రమాదం జరగకుండా నివారించాలి**

**నీరటి గంగ రెడ్డి అధ్యక్షులు, గ్రామ రైతు ఐక్య సంఘం**



**జగిత్యాల, సెప్టెంబర్ 25,ప్రజాజ్యోతి**
జగిత్యాల మండలలోని తాటిపల్లి గ్రామంలో నిజామాబాద్ వైపు వెళ్లే ప్రధాన రహదారిలో 53 సం. నాటి పురాతనమైన ఎస్ఆర్ఎస్పి కెనాల్ బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకుంది అని నీరటి గంగ రెడ్డి ,అధ్యక్షులు, గ్రామ రైతు ఐక్య సంఘం, తాటిపల్లి తెలిపారు. తాటిపల్లి గ్రామ ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు, రైతులు,స్కూల్ వ్యాన్,నిజామాబాద్ వైపు వెళ్లే ప్రయాణికులు జగిత్యాల వెళ్ళే ప్రయాణికులు ఈ బ్రిడ్జి మీద నుండే వెళ్తూ ఉంటారు. పురాతన బ్రిడ్జి కావడం, వర్షపు నీరు నిలవడంతో బ్రిడ్జి గుంతలుగా ఏర్పడి రక్షణ గోడలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. తాటిపల్లి బ్రిడ్జి శిథిలావస్థలో ఉండడం, బ్రిడ్జిపై నుంచి ప్రయాణిస్తున్న విద్యార్థులు కాలువలోకి తొంగి చూస్తున్నారని,రక్షణ గోడ లేకపోవడంతో ప్రమాదం పొంచి ఉందని తెలిపారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత



**కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 25,ప్రజాజ్యోతి:**
ఓ వ్యక్తి పోగొట్టుకున్న తన సెల్ ఫోన్ ను కరీంనగర్ రూరల్ పోలీసులు కనిపెట్టి గురువారం బాధితునికి అప్పగించారు,ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ సీఐ ఏ.నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 9న రాకేష్ అనే వ్యక్తి తన ఫోన్ ను బొమ్మకల్ లో పోగొట్టుకోగా ఆ ఫోనును ఆధునిక సాంకేతికతతో కనిపెట్టి రికవరీ చేసి అందజేసినట్లు తెలిపారు,సిఈఐఆర్ ఆధునిక సాంకేతికతను వినియోగించి పోగొట్టుకున్న ఫోన్లను గుర్తించవచ్చు అని,దీనివల్ల వ్యక్తిగత సమాచార భద్రత కూడా ఉంటుందన్నారు.మన వివరాలు నమోదు చేసి లాక్ చేయవచ్చని మొబైల్ దొరికిన తర్వాత అన్ లాక్ చేసుకునే సౌలభ్యం కూడా ఉంటుందన్నారు.ఫోన్లను కనిపెట్టడంలో విశేషంగా కృషి చేసిన కానిస్టేబుల్ విశ్వతేజను సీఐ అభినందించారు.

# జిపిఎఫ్ ప్రతిపాదనలు జిల్లా పరిషత్ కార్యాలయంలో స్వీకరించాలి

## పిఆర్ టియు టిఎస్ జగిత్యాల జిల్లా

**జగిత్యాల,సెప్టెంబర్ 25,ప్రజాజ్యోతి**



జగిత్యాల జిల్లాలోని జిల్లా పరిషత్ ఆధీనంలో పనిచేయుచున్న దాదాపు 1600 మంది ఉపాధ్యాయుల జిపిఎఫ్ లోన్స్ పార్ట్ ఫైనల్స్ ఫైనల్ పేమెంట్ జిల్లా విద్యాధికారి కార్యాలయం ద్వారా కాకుండా నేరుగా జిల్లా పరిషత్ కార్యాలయంలో స్వీకరించాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి గౌతమ్ రెడ్డి కి పిఆర్ టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డిలు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మాదిరిగానే జీవో ఎంఎస్ నెంబర్ 40 ప్రకారం ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారుల మంజూరు చేసిన జిపిఎఫ్ లోన్స్ పార్ట్ ఫైనల్స్ ప్రతిపాదనలు నేరుగా జిల్లా పరిషత్ కార్యాలయంలో స్వీకరించాలి అని వారు తెలిపారు.

# విద్యుత్ అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 25, ప్రజాజ్యోతి**
జగిత్యాల సర్కిల్ టీజీ ఎన్ పిడిసిఎల్ సంస్థ ఆధ్వర్యంలో పద్మనాయక కల్యాణ మండపంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అదన కలెక్టరు బిఎస్ లత విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ సుదర్శనం పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ సంస్థలో పని చేస్తున్న మహిళలు పాటలు పాడుతూ ,దండియా ఆడుతూ బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఏవో తిరుపతయ్య,డీఈ లు గంగారాం, మధుసూదన్,ఏవో శ్రీనివాస్ జిల్లా స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రి దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న అడువాల జ్యోతి



**జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 25,ప్రజాజ్యోతి**
జగిత్యాల పట్టణంలోని పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ గాయత్రి దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి శ్రీ గాయత్రి దుర్గాదేవి అమ్మవారికి నామాలు సమర్పించారు.జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్.ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం సభ్యులు నాయకులు మహిళలు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ని కలిసిన అఖిల భారత యాదవ మహాసభ సభ్యులు



**జగిత్యాల,సెప్టెంబర్ 25,ప్రజాజ్యోతి**
అఖిల భారత యాదవ మహాసభ జగిత్యాల జిల్లా సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను కలిసి జగిత్యాల జిల్లా కేంద్రంలో యాదవ భవన్ నిర్మాణం కోసం యాదవ విద్యార్థుల హాస్టల్ కోసం జిల్లా కేంద్రంలో స్థలాన్ని కేటాయించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే స్థలం కేటాయింపుకు తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పలుమారు మల్లేష్ యాదవ్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మా నాన్న ఫౌండేషన్ సేవలు గ్రామానికి ఆదర్శం

**తరిగొప్పుల సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):**
జనగాం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు అంకుశాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని తాటికొండ అంబదాసు, అదే గ్రామానికి చెందిన పోగుల వెంకటమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన మండల యువ నాయకుడు బైకాని బాలరాజు యాదవ్ వారి కుటుంబాలను పరామర్శించి వారి ఆత్మశాంతి కోసం ప్రార్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబంలో పెద్ద దిక్కుని కోల్పోవడం చాలా బాధాకరం. అని అన్నారు పార్టీ తరపున ఎల్లప్పుడూ ఈ కుటుంబాలకు అండగా ఉంటాం అని తెలిపారు.అమ్మానాన్న ఫౌండేషన్ ద్వారా ఇరువురి కుటుంబాలకు 75 కేజీల బియ్యాన్ని అందజేశారు.ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన విషయం ఏమిటంటే బైకాని బాలరాజు తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అమ్మానాన్న ఫౌండేషన్'ను స్థాపించి, ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తూ, గ్రామంలో పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.ఈ ఫౌండేషన్ ద్వారా ఇప్పటి వరకు గ్రామం లో ఎవరు చనిపోయినా ప్రతి కుటుంబానికి నిత్యవసర సరుకులు అందిస్తూన్నారు అయన సేవలు గ్రామానికే కాకుండా మండల కేంద్రం లో కుడా సేవా కార్యక్రమాలు చేపడుతున్నాడు కొన్ని సందర్భాలలో సామాజిక సేవా కార్యక్రమాలుగ్రామంలో ఆపదలో అండగా నిలిచే నమ్మదగిన ఆధారంగా అమ్మానాన్న ఫౌండేషన్ పేరుపొందింది.

# షుగర్ ఫ్యాక్టరీ పునరోద్ధరణ కుఅభిప్రాయాలు చెప్పాలని ఉద్యమకారుడు గోరుమంతుల ప్రవీణ్ కుమార్



**మెట్ పల్లి, సెప్టెంబర్ 25, ప్రజాజ్యోతి:**
ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోని ఏకైక పరిశ్రమ అయిన ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్దరణ కోసం వస్తున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , రాష్ట్ర ప్రభుత్వం నియమించిన అధికారులు ఇండస్ట్రీయల్ ప్రిన్సిపాల్ సెక్రటరీ కి,అగ్రికల్చర్ ప్రిన్సిపల్ సెక్రటరీ కి,జగిత్యాల జిల్లా కలెక్టర్ కి, , గురువారం 26/09/2025 రోజున వస్తున్న సందర్భంగా షుగర్ ఫ్యాక్టరీ పునరుద్దరణ కోసం పాటుపడ్డ ప్రతీ ఒక్క ఉద్యమకారులు, కార్మిక కుటుంబాలు రైతులు వేంపేట్ గ్రామం దగ్గరలో గల ఎస్.వి.ఎస్ ఫంక్షన్ హాల్ లో రైతుల తో అధికారుల ముఖాముఖి కార్యక్రమానికి వచ్చి మన అభిప్రాయాలు చెప్పవలసిందిగా కోరుతున్నాము. ముఖ్యంగా షుగర్ ఫ్యాక్టరీ పునరుద్దరణ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు అలాగే శుభాకాంక్షలు తెలియజేస్తూ షుగర్ ఫ్యాక్టరీ రీ ఓపెన్ కావడం వల్ల కేవలం రైతులే కాకుండా, కార్మికులు చుట్టుపక్కల గ్రామాలు అన్నీ రకాలుగా లబ్ధి పొందుతారని రేపటి కార్యక్రమానికి వచ్చి అభిప్రాయాలు మాత్రమే చెప్పాలని,అధికారులు అనుకున్నట్టు 10000 ఎకరాలు పైన చెరుకు సాగు విస్తీర్ణం ఉంటుందని ప్రతీ ఒక రైతు ఫ్యాక్టరీ ఓపెన్ కావాలని కోరుకుంటున్నారని తెలియజేయాలి.వచ్చే అధికారులకు మన ఇన్నేళ్ల పోరాట ఉద్దేశ్యం చెప్పాలని ఇందులో రాజకీయ దురుద్దేశాలు లేకుండా ప్రతీ ఒక్కరూ సానుకూలంగా ఫ్యాక్టరీ పునరుద్దరణ మాత్రమే ధ్యేయంగా అభిప్రాయాలు చెప్పాలని షుగర్ ఫ్యాక్టరీ పునరోద్ధరణ ఉద్యమకారుడు గోరుమంతుల ప్రవీణ్ కుమార్ స్థానిక రైతులను రైతు నాయకులను, అన్నీ పార్టీల నాయకులను కోరారు.

# పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు




**జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 25,ప్రజాజ్యోతి**
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాజీ అధ్యక్షులు బిజెపి సిద్ధాంతకర్త పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 109వ జయంతి వేడుకలు జగిత్యాల బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా నాయకులు వారికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు సేవపక్ష కన్వీనర్ రాగిళ్ల సత్యనారాయణ మాట్లాడుతూ 1937లో ఆర్ఎస్ఎస్ ప్రచారక్ గా 1952లో భారతీయ జనసంఘ్ ఆవిర్భావం తర్వాత ఉపాధ్యక్షులుగా 1967 సంవత్సరంలో జనసంఘ్ జాతీయ అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు స్వీకరించి దేశానికి ఎన్నో సేవలు చేశారని కొనియాడారు. ఒక సాధారణ కుటుంబంలో పుట్టిన దీన్ దయాల్ ఉపాధ్యాయ సమాజం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప త్యాగ జీవి అని సమాజానికి ఆదర్శంగా నిలిచిన వారని అన్నారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించిన తరువాత రాజ్యాంగ ఫలాలు దేశ ప్రజలందరికి అందరికీ సమానంగా అందాలని దారిద్రరేఖకు దిగువన ఉన్న ప్రతి పేదవాడికి అందినప్పుడే నిజమైన స్వాతంత్రం సిద్ధించినట్లవుతుందని అన్నారని గుర్తు చేశారు.వారి ఆశయాలకు అనుగుణంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలన కొనసాగిస్తున్నారని వారి ఆశయ సాధన కోసం బిజెపి కార్యకర్తలు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.మేధావుల సమావేశంలో జిల్లాలోని వివిధ వర్గాలకు చెందిన మేధావులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకి వారి మద్దతు కోరుతూ కార్యక్రమాలన్నీ ప్రజలకు చేరే విధంగా మేధావులు తోడ్పాటు అందించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోగ శ్రావణి ,జిల్లా ప్రధాన కార్యదర్శిలు వడ్డేపల్లి శ్రీనివాసన్ నలువాల తిరుపతి, పిల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు మ్యాదరి అశోక్, కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, జిల్లా కార్యదర్శిలు పాత రమేష్,తుకారాం గౌడ్ పట్టణ, మండల అధ్యక్షులు కొక్కు గంగాధర్, రెంటం జగదీష్, కుమ్మరి తిరుపతి, పట్టణ ప్రధాన కార్యదర్శులు సిరికొండ రాజన్న, ఆముదరాజు,ఇట్యాల రాము, దురిశెట్టి మమత తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీఎస్ఓ గా విధులు నిర్వహిస్తూ పెరిక సంఘం స్థలాన్ని ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్న మేడిశెట్టి శ్రావణ్ కుమార్ ను తక్షణమే బదిలీ చేయాలి

### - పురగిరి క్షత్రియ (పెరిక) సంఘ సభ్యుల డిమాండ్

**పర్వతగిరి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):**
పర్వతగిరి మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన మేడిశెట్టి శ్రావణ్ కుమార్ మండల కేంద్రంలోని తహాసిల్దార్ కార్యాలయంలో మండల ప్లానింగ్ స్టార్టటిక్ ఆఫీసర్ (ఎంపీ ఎస్ఓ)గా విధులు నిర్వహిస్తూ తన అధికారాన్ని ఉపయోగిస్తూ, తన గ్రామా ఎస్టీ వర్గానికి చెందిన పలువురిని మండల కేంద్రంలోని పురగిరి క్షత్రియ (పెరిక) కుల సంఘానికి చెందిన స్థలాన్ని ఆక్రమించుకోవడానికి గురువారం దాదాపు 100 మందికి పైగా తన అనుచరులను కొడవళ్లతో పంపించి భయభ్రాంతులకు గురి చేశారని, దాడి చేయడానికి వచ్చిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని, అధికార దుర్యోగానికి పాల్పడిన స్థానికుడైన మేడిశెట్టి శ్రావణ్ కుమార్ ను తక్షణమే పర్వతగిరి మండలం నుండి బదిలీ చేయాలని, రోలకల్ చెరువు ముందు తండ గ్రామవాసి లూనావత్ మంజ నాయక్ జెసిపి ని సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పురగిరి క్షత్రియ (పెరిక) సంఘం అధ్యక్షులు నరెడ్ల సమ్మయ్య, ఉపాధ్యక్షులు సాంబయ్య, చంద్రయ్య, సూరయ్య, చేరాలు, వెంకటేశ్వర్లు, తదితర సంఘం సభ్యులు పాల్గొన్నారు.






### మహిళ పట్ల లైంగిక వేధింపులకు పాల్పడి, తీవ్ర మానసిక వేదనకు గురిచేసి

# ఆత్మహత్య చేసుకునేందుకు కారణమైన నిందితుడికి జైలుశిక్ష



**జగిత్యాల,సెప్టెంబర్ 25,ప్రజాజ్యోతి**
మహిళలను తరచూ వెంబడిస్తూ, లైంగిక కోరికలు తీర్చమని శారీరకంగా, మానసికంగా వేధిస్తూ, ఫోన్ కాల్స్ ద్వారా అసభ్యంగా మాట్లాడి, బెదిరింపులకు పాల్పడి ఆత్మహత్య చేసుకునేందుకు కారణమైన నిందితుడికి మొహమ్మద్ రహీం తండ్రి. ఇస్మాయిల్, వయసు 38 సంవత్సరాలు, జొగాపూర్ గ్రామం (రాజన్న సిరిసిల్ల జిల్లా), కి చెందిన వ్యక్తి పై నమోదు అయిన రెండు వేరు వేరు కేసు లలో నిందితుడికి జైలు శిక్ష విదిస్తూ న్యాయమూర్తి డి. నాగేశ్వర్ రావు, సీనియర్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి , మెట్ పల్లి కీలక తీర్పులు వెలువరించారు.

**కేసు -1:**
మెట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిదికి చెందిన బాదిత మహిళను నిందితుడు మొహమ్మద్ రహీం తరచు వెంబడిస్తూ తన లైంగిక కోరికలు తీర్చమని శారిరకముగా మానసికముగా వేదిస్తూ, అలాగే తరచు అట్టి మహిళకు, ఫోన్ కాల్స్ చేస్తూ కూడా, అసబ్యకరంగా మాట్లాడడం బెదిరించడ జరిగినది. ఇట్టి వేదింపుల గురించి బాదిత మహిళా 2018 ఫిబ్రవరి 1 వ రోజున మెట్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్.ఐ శంకర్ రావు, నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా నిందితుడు మొహమ్మద్. రహీం కు 2 సంవత్సరముల జైలు శిక్ష రూ.లు. 2,000/- జరిమానా ను విదిస్తూ గురువారం రోజు తీర్పు ను వెల్లడించడజరిగినది.

**కేసు2:**
శారీరకంగా, మానసికంగా వేదించడం వంటి కేసు లు నమోదు అయన తరువాత కూడా నిందితుడు తన ప్రవర్తనలో మార్పు రాకపోగా బాధితురాలిని, ఆమె భర్తను, కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా వేధించడం వంటివి చేయడం జరిగినది. బాదిత మహిళ ఇట్టి అవమానం తట్టుకోలేక 2018 మార్చి 25న ఉదయం 9 గంటలకు ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకోవడం జరిగినది. ఈ సంఘటనపై మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు నిందితుడిపై మరొక కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తిచేసిన పోలీసులు, కోర్టులో ఛార్జ్షీట్ దాఖలు చేయడం జరిగినది. విచారణ అనంతరం, సాక్ష్యాలు, వాంగ్మూలాలు సమీక్షించిన న్యాయమూర్తి డి.నాగేశ్వర్ రావు, సీనియర్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి, మెట్ పల్లి నిందితుడు మొహమ్మద్ రహీంకు 5 సంవత్సరాల జైలు శిక్ష రూ.2,000/- జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించు కోలేరని పోలిసులు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ న్యాయ నిరూపణ జరిపి ఖచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన అధికారులను సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

# వృద్ధ్యప్యంలో దంత సమస్యలకు ఆధునిక పరిష్కారం

### దంతవైద్య శాల ఇంప్లాంట్ సెంటర్ సీనియర్ దంత వైద్య నిపుణులు డాక్టర్ హరి విక్రమ్



**జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 25, (ప్రజా జ్యోతి)**
వృద్ధాప్యంలో దంత సమస్యలు తీవ్ర దుష్ప్రభావాలను చూపుతాయని జగిత్యాల జిల్లా కేంద్రం బ్రహ్మణవాడలో ఉన్న అభిషేక్ సూపర్ స్పెషాలిటీ దంతవైద్య శాల ఇంప్లాంట్ సెంటర్ సీనియర్ దంత వైద్య నిపుణులు డాక్టర్ హరి విక్రమ్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ కార్యాలయంలో పెన్షనర్లకు,సీనియర్ సిటిజెన్లకు దంత సమస్యల పరిష్కారముపై అవగాహన కల్పించారు. డాక్టర్ హరి విక్రమ్ మాట్లాడుతూ దేశంలో 60 ఏళ్ళు దాటిన వారిలో పూర్తిగా దంతాలు కోల్పోయే వారు సుమారు 30 నుంచి 40 శాతం మంది ఉంటారన్నారు.నోటి ఆరోగ్య సంరక్షణ ను నిర్లక్ష్యం చేస్తే దంతాలు త్వరగా ఊడిపోతాయని వృద్ధాప్యంలో ఎదురవుతున్న దంత సమస్యలకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కారం లభిస్తుంద న్నారు.నోటి శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వక పోతే వయసు పై బడుతున్న కొద్దీ దంతాలు ఊడిపోతా యన్నారు.ధీన్తో ఆహారాన్ని సరిగా నమిలితినలేని పరిస్థితి ఉంటుందన్నారు. ముఖంలోనూ మార్పులు కనిపిస్తుంటాయని,ఈ సమస్యలకు ఇప్పుడున్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానం తో కృత్రిమ దంతాలను అమర్చవచ్చన్నారు. కట్టుడు దంతాల మాదిరిగా కాకుండా ఇప్పుడు వస్తున్న అధునాతన ఇంప్లాంట్లు సహజ సిద్ధంగా అమరుతాయని చెబుతూ పిల్లలకు,పెద్దలకు కలుగుతున్న పలు దంత సమస్యలు.పరిష్కారంపై వివరించారు.ఈ కార్యక్రమంలో టీ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి పి.హన్మంత్ రెడ్డి,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు,ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.సత్యనారాయణ,సంయుక్త కార్యదర్శులు దిండిగాల విఠల్,కట్ట గంగాధర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి రాజ్ మోహన్,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,మల్యాల అధ్యక్షుడు ఎం.డి.యాకూ బ్,కార్యదర్శి వీరారెడ్డి,రాయికల్ అధ్యక్షుడు వై.వేణుగోపాల్ రావు,మెట్ పల్లి అధ్యక్షుడు మురళి,తదితరులు పాల్గొన్నారు.

# శాకంబరి అమ్మవారి అలంకరణ దుర్గానవరాత్రి

**గొల్లపల్లి, గురువారం, 25 సెప్టెంబర్ 2025, ప్రజాజ్యోతి**
గొల్లపల్లిలో దుర్గానవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శాకంబరి పండుగను ఘనంగా నిర్వహించారు. ఆర్య వైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు అనంతుల భూమయ్య ఆధ్వర్యంలో భక్తులు ఒకచోట చేరి కూరగాయలు, పండ్లతో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు, మంగళహారతులు, భజనలతో భక్తి రసాన్ని ఆస్వాదించారు. శాకంబరి అనే పదమే భక్తులకు అన్నపానాదులను సమృద్ధిగా ప్రసాదించే తల్లి అనే అర్థాన్ని కలిగిస్తుంది. వేదపురాణాలలో చెప్పినట్టుగా కరువు, కష్టం, దుష్ట శక్తుల నుండి భూమిని రక్షించడానికి శాకంబరి రూపంలో దుర్గామాత అవతరించి ప్రజలకు అన్నదానాన్ని ప్రసాదించిందనే నమ్మకం ఉంది. భక్తులు ఇళ్లలోనుంచి తాజా కూరగాయలు, పంటలు, పండ్లు తీసుకొచ్చి సద్భక్తితో సమర్పించారు. చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ



పాలుపంచుకొని భజనలతో వాతావరణాన్ని గంభీరంగా మార్చారు. అనంతుల భూమయ్య మాట్లాడుతూ "శాకంబరి పండుగ ఆహార ప్రాధాన్యతను గుర్తుచేయడమే కాకుండా ప్రకృతి రక్షణ, రైతుల కష్టం, భక్తి మార్గం అనే మూడు ప్రధాన పాఠాలను మనకు నేర్పుతుంది. ఈ ఉత్సవాల ద్వారా సమాజంలో ఐక్యత, సాంప్రదాయ సంస్కృతి నిలుస్తాయి" అని అన్నారు. ఈ ఉత్సవం ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం కలిగించడమే కాకుండా, యువతరానికి భారతీయ సాంప్రదాయ విలువలను పరిచయం చేసింది.

## శాకాంబరీ మాత అలంకరణలో దుర్గ దేవి

**జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 25,(ప్రజా జ్యోతి)**



జయ దుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో శాకాంబరీ మాత అలంకరణలో దుర్గ దేవి 4వ రోజు గురువారం అమ్మవారు దర్శనం ఇచ్చారు. సప్తశతి పారాయణము మంత్ర పుష్పంము నవగ్రహ కళాశాలకు మతాలచే కుంకుమ పూజ నిర్వహించబడినది. అధిక సంఖ్యలో భక్తులు భవాని దిక్షపరులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు తదనంతరం అమ్మవారి ప్రసాదంగా అన్నదానము పంపిణీ చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో జయ దుర్గ సేవ సమితి సభ్యులు భక్తులు, భవాని దీక్షపరులు తదితరులు పాల్గొన్నారు.

# 2025 -27 వైన్ (ఏ4) షాప్‌లకు టెండర్ అప్లికేషన్లు

**జిల్లా ప్రొబేషన్ ఎక్సైజ్ అధికారి ఏ. సత్యనారాయణ**

**ఒక్కొక్క అప్లికేషన్ ఫీజు రూ. 300000**

**ఈ నెల 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరించనున్నారు**

**కలెక్టర్ సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో వైన్ షాపులకు డ్రా**



**జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 25,(ప్రజాజ్యోతి)**
జగిత్యాల జిల్లాలో 2025 -2027 సంవత్సరం వరకు కొనసాగానున్న వైన్ (ఏ 4) షాప్ లకు టెండర్ అప్లికేషన్లు సెప్టెంబర్ 26నుంచి అక్టోబర్ 18 వరకు కొనసాగనున్నాయి అని జిల్లా ప్రొబేషన్ ఎక్సైజ్ అధికారి ఏ. సత్యనారాయణ తెలిపారు. ఈ వైన్ షాపుకు డ్రాను కలెక్టర్ సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో మినీ కాన్ఫరెన్స్ హాల్ లో డ్రా ప్రక్రియ ను చేపట్టారు.ఈ నెల 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరించనున్నారు.అప్లికేషన్లు ఇచ్చేందుకు ఆఖరి గడువు వచ్చే నెల (అక్టోబర్) 18వ తేదీ కాగా వచ్చే నెల 23వ తేదీన దుకాణాల లైసెన్స్ కేటాయించేందుకు డ్రా తీయనున్నారు.డిసెంబర్ 01 వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయి. దీనికి సంబంధించి జగిత్యాల జిల్లాలో గల 71 షాపులకు గాను 14 గౌడ కులస్తులకు 8 ఎస్సీలకు కేటాయించారు. ఇట్టి 22 షాపులకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ సూపరిండెంట్, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి, జిల్లాఎస్సీ సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో గౌడ, ఎస్సీ రిజర్వేషన్ల కోసం డ్రా తీశారు.వైన్ షాప్ అప్లికేషను సెప్టెంబర్ 26 నుంచి తీసుకోనున్నారు.ఒక్కొక్క అప్లికేషన్ ఫీజు రూ .300000 కాగా, వైన్ షాపు పిరియడ్ రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం నిర్ణయించింది అని జిల్లా ప్రొబేషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఏ . సత్యనారాయణ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ సిఐ సిహెచ్. రాజమౌళి, జగిత్యాల సిఐ సర్వేశ్వరరావు, ఎస్ఐలు మేఘమాల,రాజేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

## సువర్ణ దుర్గ అమ్మ వారి వసంతోత్సవం

**జగిత్యాల టౌన్,సెప్టెంబర్25,ప్రజాజ్యోతి**




జగిత్యాల పట్టణంలోని దరూర్ శ్రీ కోదండ రామాలయం కల్యాణ వేదిక ఆవరణలో దసరా నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా గురువారం రోజు అమ్మ వారికి వివిధ రకాల పండ్లతో అమ్మవారికి అలంకారం చేసి భక్తులకు దర్శనము ఇచ్చారు తదుపరి సప్త హారతులు ఇచ్చారు ఈ కార్యక్రమంలో భవాని దీక్షా పరుల తో పాటు భక్తులు,సువర్ణ దుర్గా సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## కొత్త మద్యం షాప్ దుకాణాలకు రేపటి నుంచి దరఖాస్తుల స్వీకరణ : ఎక్సైజ్ సి ఐ శ్రీనివాస్

ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 25 ప్రజాజ్యోతి

ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ కార్యాలయం పరిధిలోని 14 షాపు ఉన్నాయి అందులో గౌడ సామాజిక వర్గానికి మూడు షాపులను కేటాయించగా ఎస్సీ సామాజిక వర్గానికి రెండు షాపులు ఉన్నాయని తెలిపారు దరఖాస్తులు 26 9 2025 , నుండి 18 10 2025 వరకు టెండర్ దరఖాస్తులు స్వీకరిస్తామని 23 10 2025 లక్కీ డ్రా ఉంటుందని, ధరావత్ ఫీజు 3 లక్షల లక్షల రూపాయలు నాను రిపెండబుల్, రెండు సంవత్సరాల కాల పరిమితి ఉంటుందని తెలిపారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమ పూజ, పల్లకిసేవ



వేములవాడ, సెప్టెంబర్ 25, (ప్రజాజ్యోతి):

వేములవాడ పట్టణంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాజశ్యామల దేవి కుంకుమ పూజ, పల్లకి సేవలో రాష్ట్ర ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత ఉంటుందని సూచించారు. దేవా,దేవి అమ్మవార్ల దీవెనలతో అందరు సంతోషంగా ఉండాలని అన్నారు. దేవి నవరాత్రుల సందర్భంగా దేశవ్యాప్తంగా ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని అన్నారు.రాజన్న ఆలయంలో అమ్మవారు ప్రతి రోజు వివిధ రూపాల్లో దర్శనం ఇస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందన్నారు. ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## సింగరేణి ఆర్జీవన్ లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

గోదావరిఖని , సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి):

సింగరేణిఆర్జీ1లో ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. గురువారం సాయంత్రంఆర్జీ1 జీయం కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ఆర్జి1 జీఎం డి.లలిత్ కుమార్,ఆర్జీ1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ హాజరై కొబ్బరికాయ కొట్టి బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఎప్పుడు విధి నిర్వహణలో బిజీగా ఉంటున్న ఉద్యోగులు పండుగల సమయంలో మాత్రం సంప్రదాయ దుస్తులు ధరించి భక్తి శ్రద్ధలతో రకరకాల పూలతో బతుకమ్మలు పేర్చి సంబురాలు చేసుకోవడం వారి మానసిక ఉల్లాసానికి భక్తి భావానికి తెలంగాణ సంస్కృతిలో భాగంగా పూలనే దేవతలుగా తీరొక్క పూవులను బతుకమ్మలుగా పేర్చి 9రోజులు పూజించే గొప్ప సంస్కృతి అన్నారు.సంస్కృతి సంప్రదాయల పై నేటితరానికి తెలపాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు.అనంతరం తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆట పాటలతో కోలాటాలతో మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,సిఎంఓఏఐ ప్రతినిధి క్రాంతి కుమార్,ఏఐటియుసి ప్రతినిది రాజు,డిజీఎం ఫైనాన్స్ ధన లక్ష్మిబాయి,పర్చేస్ అధికారి బీమా,డివైపియం వేణు,సీనియర్ పిఒ హనుమంత రావు పాల్గొన్నారు.



# కోసాకు కడసారి వీడ్కోలుఅంతిమయాత్ర





తంగళ్లపల్లి సెప్టెంబర్ 25:(ప్రజా జ్యోతి): చత్తీస్గఢ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎన్ కౌంటర్ లో నేలకొరిగిన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు కడారి సత్యనారాయణరెడ్డి అలియాస్ కోసా భౌతిక కాయం గురువారం ఉదయం స్వగ్రామానికి చేరుకుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం గోపాల్ రావుపల్లె గ్రామానికి చెందిన కడారి సత్యనారాయణ రెడ్డి దాదాపు 45 ఏళ్ల క్రితమే విప్లవ భావాలకు ఆకర్షితులై అప్పటి పీపుల్స్ పార్టీలో చేరి అంచలంచెలుగా కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు. ఇటీవల మావోయిస్టు పార్టీకి వరుస ఎదురుదెబ్బలు తగులుతూ అగ్ర నేతలు నేలకొరుగుతున్న విషయం తెలిసింది. ఈ క్రమంలో మూడు రోజుల క్రితం చత్తీస్గఢ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎన్కౌంటర్లో అగ్రనేత కోసాను



కూడా మావోయిస్టు పార్టీ కోల్పోయింది. ఎన్కౌంటర్లో హతమైన ఆయన మృతదేహం స్వగ్రామం గోపాలరావుపల్లె కి చేరుకోవడంతో నాలుగు దశాబ్దాలకు పైగా కనిపించకుండా పోయిన కోస విగతజీవిగా రావడానికి చూసి చలించిపోయిన కుటుంబ సభ్యులు బంధువులుకన్నీటి పర్యంతమయ్యారు. గ్రామస్తులు ఆయనను కడసారి చూసేందుకు తరలివచ్చారు. విప్లవ సంఘాలు, బంధుమిత్రుల కమిటీ ప్రతినిధులు మావో అగర నేత కోసాకు ఘనంగా నివాళులర్పించారు. సత్యనారాయణ రెడ్డికి నివాళులర్పిస్తూ గ్రామంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

## భారతీయ జనతా పార్టీకి పటిష్టతకు దీన్ దయాళ్ పునాదులు

**అర్బన్ మండల బీజేపీ అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్**

వేములవాడ, సెప్టెంబర్ 25, (ప్రజాజ్యోతి): వేములవాడ అర్బన్ మండల బిజెపి పార్టీ కార్యాలయంలో గురువారం పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతినిఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలు వేసి, నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ అంత్యోదయ, ఏకాత్మ మానవవాద సిద్ధాంత రూపకర్త, సంఘ సంస్కర్త, అర్థశాస్త్రవేత్త, రాజకీయ నాయకులు, భారతీయ జనతా పార్టీకి పటిష్ట పునాదులు వేసిన సమర్థులు, నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన



మహానుభావుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ చింతపల్లి వెంకటేశ్వరరావు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు గంట మహేష్, అధికార ప్రతినిధి కర్రె పవన్, కార్యదర్శి సంజీవరెడ్డి, నాయకులు గుండెకర్ల లక్ష్మణ్, ఎర్రం రమేష్, చింతకుంట నరసయ్య, బొల్లు తిరుపతి యాదవ్, వేముల నాగరాజ్, ఎర్నాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గని ప్రమాద మృతుల వారసులకు సూటబుల్ ఉద్యోగాలు

**- సింగరేణి యాజమాన్యంతో ఏఐటీయూసీ ట్రైపార్టైట్ అగ్రిమెంట్**



రామగిరి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి) : సింగరేణి కంపెనీలో మైన్ యాక్సిడెంట్లలో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగుల కుటుంబాల డిపెండెంట్లకు ఇప్పటి వరకు టెక్నికల్ అర్హత ఉన్నవారికి మాత్రమే సూపర్వైజర్, టెక్నీషియన్ స్థాయిలో ఉద్యోగాలు ఇచ్చేవారు. కానీ నాన్-టెక్నికల్ డిగ్రీలు లేదా అర్హతలు కలిగిన వారసులకు మాత్రం అండర్‌గ్రౌండ్ జనరల్ అసిస్టెంట్ పోస్టులకే పరిమితం చేశారు. ఈ కారణంగా ప్రమాదాలలో మరణించిన చాలామంది ఉద్యోగుల పిల్లలకు తగిన సూటబుల్ ఉద్యోగం ఇవ్వకపోవడం వల్ల అసంతృప్తి నెలకొంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు గుర్తింపు సంఘంగా ఎన్నికైన ఏఐటియుసి సింగరేణి యాజమాన్యంతో చర్చించి స్ట్రక్చరల్ కమిటీలో ఈ డిమాండ్‌ను చేర్చింది. ఫలితంగా 25-09-25న హైదరాబాద్‌లో డిప్యూటీ సిఎల్సి సమక్షంలో యాజమాన్యం, గుర్తింపు సంఘం మధ్య ట్రైపార్టైట్ అగ్రిమెంట్ కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం ఇకపై నాన్-టెక్నికల్ అర్హతలు కలిగిన డిపెండెంట్లకు కూడా గ్రేడ్%-%3 క్లర్క్ (మినిస్ట్రియల్ స్టాఫ్) ఉద్యోగాలు ఇవ్వబడతాయి. అలాగే గతంలో ప్రమాదంలో మరణించిన ఉద్యోగుల వారసులకు జనరల్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఇచ్చి ఉంటే, వారికి కూడా ఈ ఒప్పందం ప్రకారం సూటబుల్ పోస్టులు కేటాయించబడతాయి. ఈ మేరకు యాజమాన్యం త్వరలో సర్క్యులర్ జారీ చేయనుంది. అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గని కార్మికుల డిమాండ్లను పరిష్కరించేందుకు గుర్తింపు సంఘం కృషి చేస్తోందని, ఇప్పటికే కొన్ని ఒప్పందాల అమలుకు సర్క్యులర్లు వెలువడ్డాయని, మరికొన్ని డిమాండ్లు కమిటీల్లో చర్చించి త్వరలో అమలు చేయనున్నట్లు సంఘం నాయకులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, అదనపు ప్రధాన కార్యదర్శి మిరాల రంగయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవీ రావు, నాయకులు మడ్డి ఎల్లయ్య, వీరభద్రయ్య, ముఖ్య సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 25( ప్రజా జ్యోతి) :** ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆధ్యాత్మికనే , మనిషికి మనిషిగా ఎదగడమే లక్ష్యంగా ఉండాలని చెప్పిన గొప్ప మానవతావాది దీన్ దయాళ్ ఉపాధ్యాయ అని మండల బిజెపి అధ్యక్షులు రేపాక రామచంద్రారెడ్డి కొనియాడారు .అంత్యోదయ సిద్ధాంత రూపకర్త ఏకాత్మకత మానవతావాది సంఘసంస్కర్త ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నాయకులు భారతీయ జనతా పార్టీకి పటిష్ట పునాదులు వేసిన నాయకత్వ లక్షణాలు తన నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయని మహానుభావుడు అంటే దీన్ దయాల్ ఉపాధ్యాయాన్ని పేర్కొన్నారు .ఆయన జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు .బిజెపి బిజెపి పార్టీ కార్యాలయంలో మొక్కలు నాటారు .ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు రేపాక రామచంద్రారెడ్డి పాటు పట్టణ అధ్యక్షులు గంట బాలకృష్ణ ,జిల్లా కార్యదర్శి మద్దుల బుగ్గారెడ్డి ,జిల్లా అధికార ప్రతినిధి బందారం లక్ష్మారెడ్డి ,ఉపాధ్యక్షులు సాగ లక్ష్మణ్ ,బాలా గౌడ్ మల్లారం మహేష్ ,మేడిశెట్టి బాలయ్య ,రంజిత్ ,బిజెపి మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి దుంపటి స్రవంతి తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖనిలో అంతర్జాతీయ ఫార్మసిస్ట్ దినోత్సవం వేడుకలు



**గోదావరిఖని , సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి):** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అంతర్జాతీయ ఫార్మసిస్ట్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్ లో జరిగిన కార్యక్రమానికి ఏసీఎంఓ డాక్టర్ బి.అంబిక హాజరై 29 మంది ఫార్మసిస్టులకు శాలువాలు కప్పి సత్కరించారు.మెమొంటోలు బహూకరించారు. సందర్భంగా డాక్టర్ అంబికా మాట్లాడుతూ రోగులకు మందులు టాబ్లెట్లు పంపిణీ,వాటిని వాడే విధానంలో సూచనలు,సలహాలు అందజేస్తారని,ఆరోగ్య సమస్యల నివారణ విషయంలో తగిన జాగ్రత్తలు అందిస్తారని,డాక్టర్లకు,రోగులకు అనుసంధానకర్తగా ఫార్మసిస్టు వ్యవహరిస్తూ సరైన మందులను రోగులకు అందించడం,కేవలం మందుల పంపిణీ కాకుండా హాస్పిటల్ కి సంబంధించిన యంత్ర పరికరాలు,సర్జికల్ డిస్పోజబుల్స్ మందులను సకాలంలో తెప్పించి రోగులకు అందించే విషయంలో ముందంజలో ఉన్నారని వారిని కొనియాడారు.ప్రతి సంవత్సరం కూడా అంతర్జాతీయ ఫార్మసిస్టు దినోత్సవాన్ని పండుగలా చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీఎం ఓ ఏ ఐ అధికారి డాక్టర్ విష్ణుమూర్తి పేతాలజిస్ట్,డాక్టర్లు రమేష్ సతీష్,రామ్మోహన్ డాక్టర్ శ్రీనివాస్,అరవింద్,మురళీకృష్ణ,సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జీడుల శ్రీనివాస్,వేముల అశోక్ సింగరేణి ఏరియా హాస్పిటల్ మ్యాట్రిన్ నిర్మల కుమారి,సుమంగళి,దారా సుశీల,అడప కె ం వ రా ం స్వా వి ం , ఎ.ా ం్ మ ని న్ ్ల ల ం పద్మలత,సరోజ,వెంకటేశ్వర్లు,రత్నమాల,శ్రీనివాస్,గౌరీ,విజయలక్ష్మి,లక్ష్మి,సంతోష్,ఫ్లారెన్స్ పాల్గొన్నారు.

# ఢిల్లీ నుండి రామగుండం చేరుకున్న నిఫా స్టేట్ అవార్డి చందనగిరి ప్రమీల

**-పూలమాలతో స్వాగతం పలికిన సమతా సైనికులు**



**రామగుండం,(ప్రజాజ్యోతి), సెప్టెంబర్ 25:** దేశ రాజధాని న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఈనెల 21న నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరమ్ ఆఫ్ ఆర్టిస్ట్ %ఌ% యాక్టివిట్స్ సంస్థ(నిఫా)2025 రాష్ట్రీయ అవార్డు అందుకొని గురువారం తిరిగి రామగుండం చేరుకున్న సమతా ఫౌండేషన్ , సమతా గ్రంథాలయ నిర్వాహకురాలు చందనగిరి ప్రమీలను సమతా సైనిక దళ్, సమతా ఫౌండేషన్ సభ్యులు రామగుండం రైల్వే స్టేషన్ లో రిసీవ్ చేసుకుని పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్వల్ దుర్గం నగేష్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా వివిధ కళా , సేవా రంగాలలో సేవలందించిన వారిని నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరమ్ ఆఫ్ ఆర్టిస్ట్ %ఌ% యాక్టివిట్స్ సంస్థ 2025 సంవత్సరానికి ఎంపిక చేసిన 48 మందిలో తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరిలో ప్రమీల ఎంపిక కావడం గర్వంగా ఉందన్నారు. ఇలాంటి అవార్డులు భవిష్యత్తులో మరెన్నో పొందాలని ప్రమీలతో పాటు సభ్యులందరికీ ఇలాంటి అవకాశాలు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ నాయకులు చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, గూడూరు లవన్ కుమార్, గన్న మహేష్, శ్రీ చైతన్య పాఠశాల ఉపాధ్యాయులు సంపత్ (ఆర్ఎఫ్ సి ఎల్), వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# యువత దీన్ దయాల్ అడుగు జాడల్లో నడచుకోవాలి

**- బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్**



**వేములవాడ, సెప్టెంబర్ 25:** వేములవాడ భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం దీన్ దయాల్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ దీన్ దయాల్ ఆర్ఎస్ఎస్ అధ్యక్షుడిగా, భారతీయ జనతా సంఘ ఉపాధ్యక్షుడిగా ఉంటూ శ్యామ్ ప్రకాశ్ ముఖర్జీ గారి మరణ అనంతరం ఆపద సమయంలో పార్టీ అధ్యక్షుడిగా సేవలు అందించి భారతదేశానికి బిజెపి సేవలందించేందుకు పునాదులు వేశారని గుర్తు చేశారు. వారి అడుగుజాడల్లో యువత నడుచుకోవాలని సూచించారు. కన్వీనర్ పిన్నింటి హనుమాన్లు మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా పండిట్ గా తను చేసిన సేవలు మరువలేని అని కొనియాడారు. రేగుల రాజ్ కుమార్ మాట్లాడుతూ వారి పుట్టుక దేశానికి గర్వ కారణమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకన్న, జవ్వాజి శేఖర్, అన్నం నరసయ్య, గుడిసె మనోజ్, నేరెళ్ల సాయి, కిరణ్, బిల్లా కృష్ణ, మంత్రి రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్నకొండలో మొక్కలు నాటిన బిజెపి నాయకులు



**చొప్పదండి, సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం ఆర్నకొండలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా గురువారం బిజెపి నాయకులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు మొగిలి మహేష్ మాట్లాడుతూ పండిట్ దీన్ దయాళ్ హిందూ రాష్ట్ర భావనకు పురుడు పోసిన మహర్షి, ఏకాత్మతా మానవతావాదమే నిజమైన జాతీయవాదంగా భావించిన రాజర్షి అని కొనియాడారు. స్వదేశీ, స్వావలంబన ఆలోచనలకు అంకురార్పణ చేశారని అన్నారు. సమగ్ర మానవతావాదమే భారతీయ ఆత్మగా దర్శించిన హైందవ చైతన్య కేసరి పండిట్ దీన్ దయాళ్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు గొల్లగట్టయ్య, మండల జడ్పిటిసి ఫుల్ టైం కన్వీనర్ సింగిరెడ్డి భూమిరెడ్డి, మాజీ అసెంబ్లీ కన్వీనర్ మొగిలి సారయ్య, బూత్ అధ్యక్షులు దామెర మధుసూదన్ రెడ్డి, దయ్యాల శేఖర్, తాళ్లపల్లి రవి, నాయకులు గంటల గంగారెడ్డి, వెంకటరమణ, సంతోష్ శ్రీకాంత్, తమ్మడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన రోడ్డు పై ఉన్న గుంతలు పూడ్చివేత



**కోనరావుపేట: సెప్టెంబర్.25(ప్రజా జ్యోతి):**రోడ్డుపై గుంతలు పడి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ నాయకులు స్పందించి గురువారం డస్ట్ పోసి పూడ్చారు. కొనరావుపేట మండలంలోని సుద్దాల-మారుపాక ప్రధాన దారిలోని కల్వర్టు దెబ్బతిని కుంగి తరచు గుంతలు పడడంతో అటుగా వెళ్లే ప్రయాణికులు, వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఇట్టి విషయాన్ని పలుమార్లు అధికారులకు తెలియజేసిన గుంతలను కాంక్రీట్ తో పర్మినెంట్ గా పూడ్చక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ గుంతలతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నందున మంగళ్లపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకుడు బాధవేణి బాలరాజు ఆధ్వర్యంలో డస్ట్ తో గుంతలను పూడ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్, శేఖర్, పరశురాములు, మల్లేశం, మహేష్, హరీష్, నాగరాజు, దాసు, తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ కోర్టు ఆవరణలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సుల్తానాబాద్ సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి):** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబించే పూల పండుగ బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలను జడ్జి దుర్గం గణేశ్ ప్రారంభించారు. మహిళా న్యాయవాదులు. కోర్టు మహిళా సిబ్బంది పూలతో ఆకర్షణీయమైన బతుకమ్మలు వివిధ రూపాలలో తయారుచేసి బతుకమ్మలతో ఆడుతూ పాడారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ పూలతో దేవుళ్లను పూజించే సంస్కృతి తో తెలంగాణ ఆడపడుచులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మను పూజిస్తారని అన్నారు. మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, ఏజీపీ దూడం ఆంజనేయులు , న్యాయవాదులు ఆవుల లక్ష్మీరాజం, భూసారపు బాలకిషన్ ప్రసాద్, మాడూరి ఆంజనేయులు, పదాల శ్రీరాములు, ఆకారపు సరోత్తం రెడ్డి, ఒడ్నాల రవీందర్, జోగుల రమేష్, ఆవునూరి సత్యనారాయణ, స్నేహ, సువర్ణ, సుష్మ, సుజాత, ఫర్హానా, భారతి, హారిక, మౌనిక, మహిళలు పాల్గొన్నారు.



## శ్రీ చైతన్య కళాశాలలోఅట్ల బతుకమ్మ సంబరాలు




**చొప్పదండి, సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణం లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో గురువారం అట్ల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల కరెస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవ పండుగ అని , దీన్ని తెలంగాణ ప్రజలు ప్రపంచములో ఎక్కడున్నా ఎంతో ఘనంగా జరుపుకుంటారనీ చెప్పారు. తెలంగాణ సంస్కృతినీ ప్రతిబింబించే ఈ పండుగని తెలంగాణ ఆడపడుచులు ఆట పాటలతో జరుపు కుంటారనీ అన్నారు. కళాశాల విద్యార్థిని లు బతుకమ్మ పాటలతో, కోలాటం తో ఆడి పాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, డైరెక్టర్ గుండెటి వెంకటరమణ, డైరెక్టర్లు పంతగాని అనిల్, వెంగళ హరిప్రసాద్,అధ్యాపక బృందం స్వప్న,జగన్,రాజేశం సతీష్, మౌనిక, రేఖ, వందన, లావణ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక.



**కోనరావుపేట: సెప్టెంబర్.25(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాదిగ మహారాజుల యూత్అసోసియేషన్అధ్యక్షులుగాఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా కొమ్ము వంశీ ఉపాధ్యక్షులు కొమ్ము మధు కార్యదర్శి బొడ్డు శంకరయ్య కుల సంఘ గౌరవ అధ్యక్షులుగా..కొమ్ము దేవరాజు కొమ్ము మల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న కుల సంఘ సభ్యులు మాపై నమ్మకం ఉంచి మమ్మల్ని ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో అంబేద్కర్ మాదిగ మహారాజ్ సంఘ సభ్యులందరూ పాల్గొన్నారు.

## సమిష్టికృషితో స్వచ్ఛత సాధ్యం

### రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి

**గోదావరిఖని , సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి) :** సమిష్టికృషితో స్వచ్ఛత సాధ్యమని రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి అన్నారు.స్వచ్ఛతా హీ సేవలో భాగంగా గురువారం గోదావరి నది పుష్కరఘాట్ వద్ద నిర్వహించిన ఏక్ దిన్ ఏక్ ఘంటా ఏక్ సాత్ నేషన్‌వైడ్ వాలంటరీ శ్రమదాన్ కార్యక్రమం నిర్వహించారు.



కార్పొరేషన్ సంస్థ సిబ్బంది,మెప్మా సిబ్బంది హాజరై పరిశుభ్రత డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఒడ్డున ఉన్న ప్లాస్టిక్,చెత్త ఏరి వేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ,పరిశుభ్రతా క్రమ శిక్షణ సంస్కృతిని ప్రోత్సహించడానికి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఒక మైలు రాయి అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు,సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు,ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్,ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్,మెప్మా సి ఓ లు ఊర్మిళ,శ్వేత,ప్రియ దర్శిని,వార్డు అధికారులు,సానిటరీ జవాన్లు,ఎకో వారియర్స్ ప్రతినిధులు శివ కృష్ణ,కరుణాకర్,మహేందర్ పాల్గొన్నారు.

## శ్రీ రాజ శ్యామల దేవి అమ్మవారికిప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు



**వేములవాడ, సెప్టెంబర్ 25, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాజశ్యామల దేవి కుంకుమ పూజ, పల్లకి సేవలో రాష్ట్ర ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత ఉంటుందని సూచించారు.దేవా,దేవి అమ్మవార్ల దీవెన్లతో అందరు సంతోషంగా ఉండాలని అన్నారు. దేవి నవరాత్రుల సందర్భంగా దేశవ్యాప్తంగా ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని అన్నారు.రాజన్న ఆలయంలో అమ్మవారు ప్రతి రోజు వివిధ రూపాల్లో దర్శనం ఇస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందన్నారు. ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక

### -జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శరత్ కుమార్



**వేములవాడ, సెప్టెంబర్ 25, (ప్రజాజ్యోతి):** వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ అధ్వర్యంలో బతుకమ్మసంబరాలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినులు రంగు రంగుల పూలను సేకరించి, పూలతో బతుకమ్మను పేర్చి, భక్తి శ్రద్ధలతో ఆడుతూ తమ సంస్కృతి వైభవాన్ని ప్రతిబింబించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శరత్ కుమార్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని, ఇలాంటి వేడుకలు సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రామ్ ఆఫీసర్ రవీందర్, ప్రిన్సిపాల్ శరీత్ కుమార్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది. మరియలు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



**మానకొండూర్ సెప్టెంబర్ 25 ( ప్రజా జ్యోతి ):** మానకొండూరు మండలం పచ్చునూర్ గ్రామంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో 67వ బూత్ అధ్యక్షుడు పిన్నింటి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక ప్రజలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి, బిజెపి పార్టీ నాయకులు పూసల రవి, లక్ష్మారెడ్డి, రిషి వర్ధన్, అఖిల్ రెడ్డి, సంతోష్ రెడ్డి, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రబి సీజన్ కు 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మంజూరు



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):** మండలంలోని రైస్ మిల్లులు గత నెల రోజులుగా బియ్యం ఎగుమతులు లేక నిలిచిపోవడంతో, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు దృష్టికి తీసుకు వెళ్లడంతో స్పందించిన ఎమ్మెల్యే విజయ రమణారావు బియ్యం ఎగుమతులకు మంత్రుల సహకారంతో 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కు అనుమతి పొందినట్లు జిల్లా, మండల రైస్ మిల్లర్ల సంక్షేమ సంఘం సభ్యులు పేర్కొన్నారు. రబీ 24 -25 సంవత్సరం సీజన్ కు సంబంధించి 50,000 మెట్రిక్ టన్నుల ధాన్యము నకు అదనపు కోటాను పెద్దపల్లి జిల్లా కు మంజూరుకు కృషి చేసిన పౌరసరఫరాల శాఖామాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐ టి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి సివిల్ సప్లయ్ కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు. గతంలో పెద్దపల్లి జిల్లాకు కేటాయించిన ధాన్యాన్ని స్వీకరించి పూర్తిస్థాయిలో ప్రభుత్వానికి అందించామని ప్రస్తుతం బిల్లులు ఖాళీగా ఉండడంతో ఇతర జిల్లాలకు సంబంధించిన టార్గెట్ ను ప్రభుత్వం పెద్దపల్లి జిల్లాకు కేటాయించేలా మంత్రులు కృషి చేశారని దీంతో మండలంలో ఉన్న రైస్ మిల్లులకు వారి వారి టార్గెట్ ను పూర్తి చేసే విధంగా కృషిచేసి ప్రభుత్వానికి బియ్యం నిల్వలను అందిస్తామని పేర్కొన్నారు. దీంతో నెల రోజులుగా నిలిచిపోయిన మిల్లులు పూర్తిస్థాయిలో ప్రారంభమయ్యాయి. కోటా అనుమతికి అన్నివిధాల సహకరించిన పెద్దపల్లి శాసన సభ్యులు విజయ రమణారావు కు ప్రత్యేక కృతజ్ఞతలు మిల్లర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మొరపల్లి తిరుపతిరెడ్డి, నగునూరి అశోక్ కుమార్, రైస్ మిల్లర్ల సంక్షేమ సంఘం మండలఅధ్యక్షులు పురుషోత్తమరావు, రైస్ మిల్లర్ల సంక్షేమ సంఘం మండల,కార్యదర్శి జైపాల్ రెడ్డి, మాదూరి ప్రసాద్, చీటీ కేశవరావు, పల్ల వాసు, పలువురు రైస్ మిల్ యజమానులు పాల్గొన్నారు కృతజ్ఞతలు తెలిపారు.

# న్యూఢిల్లీలో క్రిభ్ కో సమావేశానికి హాజరైన చైర్మన్




**చొప్పదండి, సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి):**
న్యూఢిల్లీలో గురువారం జరిగిన క్రిభ్ కో సర్వసభ్య సమావేశంలో చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తరపున అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో క్రిభ్ కో నూతన చైర్మన్ గా ఆంధ్రప్రదేశ్ కు చెందిన వల్లభనేని సుధాకర్ చౌదరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘ అధ్యక్షులు నూతనంగా ఎన్నికైన అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలుపుతూ, కరీంనగర్ జిల్లా రైతులు యూరియా కొరత వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, జిల్లాకు ప్రత్యేకంగా యూరియా కేటాయించాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించియూరియాకేటాయిస్తామనిహామీఇచ్చారు. కార్యక్రమంల ో నాఫ్ స్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు , పోరండ్ల సొసైటీ చైర్మన్ స్వామి రెడ్డి, అల్మాస్పూర్ సొసైటీ అధ్యక్షులు ముచ్చిడి మోహన్ రెడ్డి , కల్లెద సొసైటీ అధ్యక్షులు సందీప్ రావు పాల్గొన్నారు.

# మంథని జెఎన్టీయూలో బతుకమ్మ ఉత్సవాలు



**రామగిరి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):**
జెఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల ఆవరణలోని ఇండోర్ హాల్‌లో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థినులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ చుట్టూ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్‌కుమార్‌లు విద్యార్థినులతో బతుకమ్మ ఆడి ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల ఉద్యోగులు, విద్యార్థినులు, హౌస్‌కీపింగ్ సిబ్బంది పాల్గొని వేడుకలను మరింత ఆనందభరితంగా మార్చారు.

# సబ్ కోర్ట్ ఏపీపీకి మాజీ ఏజీపీ గుడిసె సదానందం శుభాకాంక్షలు



**వేములవాడ, సెప్టెంబర్ 25, (ప్రజాజ్యోతి):**
వేములవాడ సబ్ కోర్ట్ ఏపీపీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన న్యాయవాది అవధూత రజనీకాంత్ ను గురువారం జూనియర్ సివిల్ కోర్టు మాజీ ఏజీపీ గుడిసె సదానందం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏపీపీ అవధూత రజనీకాంత్ ను గుడిసె సదానందంశాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సబ్ కోర్ట్ ఏజిపి బొడ్డు ప్రశాంత్ కుమార్ ఉన్నారు.

# 45 యేండ్ల అజ్ఞాతవాసానికి తెర

**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 25( ప్రజా జ్యోతి) :** చత్తీస్ఘడ్ డ్ రాష్ట్రంలోని అబుజ మాడ్ లోని నారాయణ్ పూర్ జిల్లాలో జరిగిన ఎన్ కౌంటర్ లో తంగళ్ళపల్లి మండలం గోపాలరావుపల్లికి చెందిన సిపిఐ మావోయిస్టు పార్టీ కేంద్రకమిటీ సభ్యుడు సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం గోపాల్ రావు పల్లికి చెందిన కడారి సత్యనారాయణ రెడ్డి అలియాస్ కోస మృతి చెందాడు రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం గోపాలరావుపల్లి గ్రామానికి చెందిన



కడారి కృష్ణారెడ్డి అన్నముల దంపతులకు ఇద్దరు కొడుకులు కుమార్తె ఉన్నారు పెద్ద కొడుకు కరుణాకర్ రెడ్డి, చిన్న కొడుకు సత్యనారాయణ రెడ్డి అలియాస్ కోసా16 యేండ్ల వయసులో ఇల్లు అజ్ఞాతంలోకి వెళ్లిన సత్యనారాయణ రెడ్డి అలియాస్ కోసా ఈ ఎన్ కౌంటర్ లో మరణించాడు తన సొంత గ్రామమైన తంగంపల్లి మండలం గోపాలరావు పల్లెలో గురువారం అంత్యక్రియలు నిర్వహించారు.

# అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్

**కొనరావుపేట: సెప్టెంబర్.25(ప్రజా జ్యోతి):**
కొనరావుపేట మండలం ధర్మారం గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రంలో గురువారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పోషణ మాసం కార్యక్రమం ఈనెల 17 నుండి 16 అక్టోబర్ వరకు నెల రోజులపాటు ప్రతి అంగన్వాడి కేంద్రాలలో పోషణ కార్యక్రమలు నిర్వహించబడతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో మురిపాల





ప్రాముఖ్యత గురించి పోషకాహారం గురించి గర్భవతులకు బాలింతలకు అవగాహన కల్పించారు పాప పుట్టిన వెంటనే గంటలోపు మురిపాలు పట్టించాలని వివరించారు ఆరు నెలలు నిండిన పిల్లలకు అదనపు ఆహారం ఇవ్వాలని అవగాహన చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వెంగళ చంద్రకళ వెలిశాల రమాదేవి ఆయాలు పాల్గొన్నారు.

# పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి




**కోనరావుపేట: సెప్టెంబర్.25(ప్రజా జ్యోతి):**
కొనరావుపేట బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ మాట్లాడుతూ పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఇచ్చిన అంత్యోదయ మరియు ఏకాత్మక మానవ వాదం అనే నినాదాల స్ఫూర్తితో భారతీయ జనతా పార్టీ పని చేస్తుందని, సమాజంలో చిట్టచివరనున్న వ్యక్తి జీవితాల్లో కూడా వెలుగులు ఉదయించాలనే సంకల్పంతో నరేంద్ర మోదీ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. వారి ఆశయ సాధనకు భారతీయ జనతా పార్టీ నాయకులు,కార్యకర్తలు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గొట్టే రామచంద్రం జింక వెంకటి.ముష్ణం శ్రీనివాస్ గౌడ్.చింతల పార్శారములు. దుర్గం తిరుపతి.కడార్ల వికాస్.కసర్ల మల్లేశం.బెండ శ్రీనివాస్.బోయిని నర్సయ్య.పొన్నం మహేష్ లంబ వేణు,అంకమల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట "పెద్దబడి "నుంచి కేంద్ర కమిటీ వరకు (కోస) పోరుయాత్ర

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):** మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు కడారి సత్యనారాయణరెడ్డి అలియాస్ కోస ,గోపన్న, సాధు ఎల్లారెడ్డిపేట మండలం తో ప్రత్యక్ష సంబంధం ఉంది. కడారి సత్యనారాయణ రెడ్డి తండ్రి కిష్టారెడ్డి గణిత మాస్టర్ గా ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ 1976 వరకు పనిచేశారు. సత్యనారాయణ రెడ్డి ఇదే పాఠశాలలో ఐదు నుంచి 10వ తరగతి వరకు పెద్ద బడిలో విద్యనభ్యసించినట్టు తెలుస్తుంది .ఆయన పెద్దపల్లి ఐటిఐ కాలేజీలో 1975 ౹77 సంవత్సరకాలంలో చదివి ,రామగుండంలోని కేశవరావు సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేస్తూ మల్లోజి కోటేశ్వరరావు తో స్నేహంతో పీపుల్స్ వార్ ఉద్యమంలో అడిగి పెట్టాడు .కోస అలియాస్ గోపన్న, సాదు గత సోమవారం ఛత్తీస్గడ్ లోని నారాయణపూర్ జిల్లాలో ఎన్కౌంటర్ అయిన విషయం విధేయతమే. చివరిసారిగా 1980 ఉగాది రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం గోపాలరావు పెల్లికి వచ్చి కుటుంబ సభ్యులతో తన అమ్మానాన్న అన్నమ్మ ,కృష్ణారెడ్డి, అన్న కరుణాకర్ రెడ్డి రిటైర్డ్ ఎంఈఓ తో చివరిసారి చూడడం జరిగింది అప్పటినుంచి ఇప్పటివరకు ఏరియాకు రాలేదని 45 సంవత్సరాలు సాయుధ పోరాటంలో భూమికోసం ,భుక్తి కోసం ,తన పోరాటం కొనసాగించిందని పలువురు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. బిఆర్ఎస్ పార్టీ తరఫున తోట ఆగయ్య ,జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు ఫ్యాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డి బంధువులు నివాళులర్పించారు.

# స్వశక్తి పరివర్ అభియాన్ కార్యక్రమం

**కొనరావుపేట: సెప్టెంబర్.25(ప్రజా జ్యోతి):**
కొనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో స్వస్త్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించరూ ఇందులో పిల్లల వైద్య నిపుణులు డా,, ఓంకార్ చిన్న పిల్లలను పరీక్షించి మందుల పంపిణీ చేశారు అలాగే కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ



చేశారు.
మరియు ఇతర వ్యాధులున్న వారికి కూడా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సువర్ణ ఏ ఎన్ ఎం లు,సరోజ , సుష్మ, ఆశలు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాలకు నోటిఫికేషన్ విడుదల

**- అక్టోబర్ 18 వరకు దరఖాస్తుల స్వీకరణ -టెండర్ ఫీజు 3 లక్షలు నిర్ణయించిన ఎక్సైజ్ శాఖ**

**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 25( ప్రజాజ్యోతి):** కొత్త మద్యం దుకాణాలకు నోటిఫికేషన్ విడుదలైంది. నేటి నుండి (శుక్రవారం) అక్టోబర్ 18 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అక్టోబర్ 23వ తేదీన డ్రా పద్ధతిలో మద్యం దుకాణాలు కేటాయించనున్నారు. కొత్త దుకాణాలకు 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30 వరకు లైసెన్స్ కాల పరిమితిగా నిర్ణయించారు. అలాగే టెండర్ ఫీజును రూ.3 లక్షలుగా నిర్ణయించారు. గతంలో టెండర్ ఫీజు రూ.2లక్షలు ఉండగా.. ఇప్పుడు ఒక లక్ష అదనంగా పెంచుతూ మూడు లక్షలుగా తేల్చారు. అలాగే ఫీజు మొత్తాన్ని ఒకేసారి కాకుండా ఆరు విడతలుగా చెల్లించే వెసులుబాటు కల్పించారు. ఇక ప్రస్తుతం ఉన్న మద్యం దుకాణాల లైసెన్స్ గడువు నవంబర్ 30తో ముగియనుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 290 మద్యం దుకాణాల్లో గౌడ్‌లకు 15 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లు ఉంటాయి. కరీంనగర్ జిల్లాను తీసుకుంటే ఇక్కడ 94 మద్యం షాపులు, పెద్దపల్లి జిల్లాలో 77 మద్యం షాపులు, సిరిసిల్ల జిల్లాలో 48 జగిత్యాల జిల్లాలో 71 మద్యం షాపులు ఉన్నాయి. కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు చెందిన మద్యం వ్యాపారులు షాపులను దక్కించుకునేందుకు దరఖాస్తులు తీసుకునేందుకు సిద్ధం అవుతున్నారు. మద్యం వ్యాపారాన్ని శాసిస్తున్న సిండికేట్ వ్యాపారులు ఉమ్మడి జిల్లాలో అత్యధిక మద్యం అమ్మకాలు జరుగుతున్న షాపులపై కన్నేశారు.

**కరీంనగర్ జిల్లాలో మద్యం దుకాణాల రిజర్వేషన్లు ఖరారు:ఎక్సైజ్ సూపరింటెండెంట్ పి.శ్రీనివాస్ రావు:** కరీంనగర్ జిల్లాలో మద్యం దుకాణాల నిర్వహణకు రిజర్వేషన్లు ఖరారైనట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ పి.శ్రీనివాస్ రావు తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో రిజర్వేషన్ల



ఖరారు ప్రక్రియ పూర్తయింది. జిల్లాలో మొత్తం 94 మద్యం దుకాణాలకు గాను 17 దుకాణాలు గీత కార్మికులకు, 9 మద్యం దుకాణాలు ఎస్సీ కేటగిరీకి రిజర్వ్ చేశారు. 94 దుకాణాల్లో ఏయే దుకాణాలు గీత కార్మికులకు, ఎస్సీలకు రిజర్వ్ చేయాలో డ్రా పద్ధతి ద్వారా ఎంపిక చేశారు.జిల్లాలో మద్యం దుకాణాల నిర్వహణదారుల ప్రస్తుత కాలపరిమితి ఈ ఏడాది నవంబర్ 30 న ముగియనుంది. డిసెంబరు 1, 2025 నూతన టెండర్లు దారులను ఖరారు చేసేందుకు శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ పి.శ్రీనివాసరావు, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, ఎస్సీ సంక్షేమ శాఖ డిడి నాగలేశ్వర్, సిఐలు జి.రాము ఎస్.అశోక్, ఎస్.బాబా, ఎస్ఐలు మహమ్మద్ ఇషాఖ్ పాషా, విజయ్ ఎక్సైజ్ సిబ్బంది అనిల్, సాయి కృష్ణ పాల్గొన్నారు.

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థ

**ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ గుత్తికొండ రాజశేఖర్ జి**

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):** పరమ పూజనీయ డా. కేశవరామ్ బలీరామ్ హెడ్గేవార్ 1925లో మహారాష్ట్రలోని నాగపూర్ లో కేవలం పది మందితో ప్రారంభించిన రాష్ట్రీయ స్వయంసేవ సంఘ్ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా ఆవిర్భవించిందని ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ గుత్తికొండ రాజశేఖర్ జి అన్నారు. గురువారం తిమ్మాపూర్ ఖండ పర్ల పల్లి లో ఆర్ఎస్ఎస్ విజయదశమి ఉత్సవం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ 1925 నుండి 2025 ఏళ్ల ఆర్ఎస్ఎస్ ప్రస్థానం పూర్తిగా దేశసేవకోసమే కొనసాగిందన్నారు. భారతీయ చరిత్ర , సంస్కృతి, సాంప్రదాయాలను రక్షించడానికి , దేశ పరం వైభవ స్థితి కోసం ఆర్ఎస్ఎస్ వందేళ్ల గా పనిచేస్తుందన్నారు. దేశంలో ఏ ప్రకృతి విపత్తులు. , అనుకోని ప్రమాదాలు సంభవించిన ముందుకు వచ్చి ప్రజలకు సేవ చేసిన ఏకైక సంస్థ ఆర్ఎస్ఎస్ యే అన్నారు. ప్రస్తుతం ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా పంచ పరివర్తన్ దిశలో సంఘం ప్రయాణాన్ని మొదలుపెట్టిందన్నారు. అందులో భాగంగా కుటుంబ ప్రబోధన్, పర్యావరణం, సామాజిక సమరత, స్వదేశీ ,




పౌర నియమాలు / బాధ్యత లు అనే అంశాలతో ముందు కొనసాగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీ జి బి పర్లపల్లి శాఖ మేనేజర్ గుగులోతు తిరుపతి మాట్లాడారు. ,ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ ఖండ కార్యవాహ ఆవుల కుమార్ జి, ఆర్ఎస్ఎస్ బాధ్యులు నర్సింగ్ జి, పర్లపల్లి ఉపఖండ ప్రముక్ బుడిగే రమేష్ జి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మానవ హక్కుల కమిషన్ మెంబర్ మహమ్మద్ జహంగీర్

**ముస్తాబాద్ సెప్టెంబర్ 25 ( ప్రజాజ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా మానవ హక్కుల కమిషన్ మెంబర్ మహమ్మద్ జహంగీర్ తమ్ముడు సాహెబ్ హుస్సేన్ కూతురు పెళ్లికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పి కోఆప్షన్ మెంబర్ సర్వర్ పాషా, ముస్తాబాద్ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఎద్దండి నర్సింహారెడ్డి, మాజీ ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు గూడూరి భరత్, కేటీఆర్ సేన ముస్తాబాద్ మండల అధ్యక్షులు వంగూరి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



## క్రిమిసంహారక మందు తాగి మహిళ ఆత్మహత్య

**కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 25,ప్రజాజ్యోతి:** చింతకుంటకు చెందిన మచ్చ భూమక్క (62) అనే అనే మహిళ ఇంట్లో ఎవరు లేని సమయంలో క్రిమిసంహారక మందు తాగి బుధవారం ఆత్మహత్య పాల్పడింది,భర్త రాజమల్లు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చింతకుంటకు గ్రామానికిచెందిన మచ్చ భూమక్క కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది క్రిమిసంహారక మందు తాగి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఉదయం మరణించింది,మృతురాలి కుమారుడు మచ్చ కుమార స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు కొత్తపల్లి సిఐ బిల్లా కోటేశ్వర్ తెలిపారు.

## స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం

**- మహిళలకు వైద్య పరీక్షలు**

**- మండల వైద్యాధికారి గీతాంజలి**



**ముస్తాబాద్ సెప్టెంబర్ 25( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత ఆదేశాల మేరకు మండల వైద్యాధికారి ని డాక్టర్ గీతాంజలి ఆధ్వర్యంలో స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా ముస్తాబాద్ సబ్ సెంటర్లో మెడికల్ క్యాంప్ నిర్వహించారు, ఈ సందర్భంగా డాక్టర్ లహరి స్త్రీల నిపుణులు చే సుమారు 102 మంది మహిళలకు వైద్య పరీక్షలు చేయడం జరిగిందని తెలిపారు, ఇందులో భాగంగా ఏఎన్ఎం ఆశలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ సతీష్ కు ఆర్థిక సాయం

**చిట్యాల( ప్రజా జ్యోతి) సెప్టెంబర్25:** చిట్యాల ప్రెస్ కమిటీ అధ్యక్షులు కాట్రేవుల ఐలయ్య ఆధ్వర్యంలో జర్నలిస్ట్ మోకిడి సతీష్ కు ఆర్థిక సాయం అందించారు. ఇటీవల సతీష్ కాలికి గాయమై చికిత్స పొందగా చిట్యాల ప్రెస్ కమిటీ సభ్యులు అమౌంట్ ఆర్థిక సాయం గా అందించి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తపెల్లి రామచంద్రమూర్తి చింతల రమేష్ పుల్ల రవితేజ శృంగారపు రంగాచారి వెల్దండి సత్యనారాయణ బోళ్ల రాజేందర్ చింతల రాజశేఖర్ కట్కూరి రమేష్ బుర్ర రమేష్ కట్కూరి శ్రీనివాస్ మడిపడిగే సంపత్ గుర్రపు రాజమౌళి సరిగముల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి జిల్లా కార్యదర్శి కుతూరు రాజు జన్మదిన వేడుకలు

**-కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ కాళిప్రసాద్ రావు**



**సంగెం,సెప్టెంబర్25(ప్రజాజ్యోతి):** బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో గురువారం రోజున జిల్లా కార్యదర్శి కుతూరు రాజు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ గీసుగొండ మండల అధ్యక్షులు కొంగర రవి సంగెం మండల అధ్యక్షులు దామెరుపుల చంద్రమౌళి పిట్టల రమేష్ పైండ్ల శ్యామ్ చల్ల రాజు దాసరి కుమారస్వామి నరేష్ జక్కు చేరాలు కందికొండ ప్రదీప్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.